



సూర్య — నేటి దినపత్రిక


www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 2 డిసెంబర్ 2025 | 13 పేజీలు


# పల్లె పోరుకు సిద్ధమైన పార్టీలు




- స్థానిక ఎన్నికలపై దృష్టిసారించిన పార్టీలు
- పంచాయితీ ఎన్నికల్లో ఆధిపత్యం సాధించేందుకు అధికార కాంగ్రెస్
- ప్రభుత్వ వైఫల్యాలే బిఆర్ఎస్ ప్రచారాలు
- కేంద్ర పథకాలపై బిజెపి ఆశలు




**సూర్య, ముస్తాబాద్**

తెలంగాణ రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల నగరా మోగింది.మూడు విడతల్లో ఈ ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తోంది. తొలి విడత ఎన్నిక డిసెంబర్ 11వ తేదీన జరగనుండగా, రెండో విడతను డిసెంబర్ 14వ తేదీన, మూడో విడత ఎన్నిక డిసెంబర్ 17వ తేదీన నిర్వహించనుంది. అయితే పార్టీలకు అతీతంగా ఈ ఎన్నికలు జరగనున్నప్పటికీ, అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష పార్టీలైన బీఆర్ఎస్, బీజేపీలు ఈ ఎన్నికల్లో తాము బలపర్చే అభ్యర్థుల ఎన్నికను ప్రతిష్టాత్మ కంగా తీసుకున్నాయి. తాము బలపర్చే అభ్యర్థుల గెలుపుకు వ్యూహాలు రచిస్తున్నాయి.

2లో

## కలప దొంగలు ఇక కటకటాల్లోనే...

- స్మగ్లర్ల ఆట కట్టించేందుకు డాగ్ స్క్వాడ్
- డాగ్ స్క్వాడ్‌తో కలప దొంగల గుర్తింపు

**సూర్య, జగిత్యాల**



## మున్సిపల్ ఆఫీస్‌లో భారీగా అవినీతి, అక్రమాలు..

- ప్రతి పనికి బహిరంగంగా వసూలు..?
- పట్టించుకోని అధికారులు..

**సూర్య మెట్‌పల్లి:-**

మున్సిపల్ కార్యాలయంలో అవినీతి అక్రమాలు పెరిగాయని విమర్శలు వస్తున్నాయి. ప్రజలకు కనీస అవసరాలైన పారిశుధ్యం, తాగు నీరు, మౌళిక సదుపాయాల కల్పనలో అధికారులు విఫలమవుతున్నారు. ప్రభుత్వం రూ. కోట్లు ఖర్చు చేస్తున్నా క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలు కావడం లేదు. మున్సిపల్‌కు పాలక మండలి లేకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ లోపం, మున్సిపల్ అధికారుల అవినీతి, అక్రమాలతో ప్రజాధనం దుర్వినియోగం అవుతుంది.మున్సిపల్ ఆదాయ వనరులు పక్కన పెట్టి ప్రభుత్వ నిబంధనలో ఉన్న లొసుగులు వారికి అనుకూలంగా మార్చుకొని అందిన కాడికి దోపిడీ చేస్తున్నారు. ప్రధానంగా టౌన్ ప్లానింగ్, పారిశుధ్యం, రెవెన్యూ, ఇంజనీరింగ్ విభాగాల్లో అడ్డగోలుగా అక్రమాలకు పాల్పడుతున్నారు. మున్సిపల్ కార్యాలయంలో పనిచేసే (మిగతా 2లో)







## ఎన్నికల విధుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి



- నామినేషన్ స్వీకరణ ప్రక్రియను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**సూర్య తిమ్మాపూర్**

ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటిస్తూ నామినేషన్ల ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని, ఎన్నికల విధుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి (మిగతా 2లో)

సూర్య

మంగళవారం 2 డిసెంబర్ 2025

# పల్లె పోరుకు సిద్ధమైన ప్రధాన పార్టీలు

**సూర్య, ముస్తాబాద్**

**- కాంగ్రెస్ పార్టీ అధికార బలం...**

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రస్తుత అధికార పార్టీగా పల్లె పోరులో (పంచాయతీ ఎన్నికలు) ముందంజలో ఉంది.పథకాల అమలు వ్యూహం, ఇందిరమ్మ ఇళ్లు, చీరలు,రుణ మాఫీలు వంటి సంక్షేమ పథకాల పంపిణీ ద్వారా గ్రామీణ ఓటర్ల మద్దతు పొందుతోంది. ఈ పథకాలు గ్రామాల్లో అమలులో ఉండటం వల్ల సర్పంచ్,వార్డు స్థానాలకు కాంగ్రెస్ అభ్యర్థులు బలపడ్డారు.ఓటరు జాబితాలు రిలీజ్‌తో మహిళా,యువ ఓటర్లపై దృష్టి సరిస్తున్నారు.అధికార బలం,సంక్షేమ పథకాలు కాంగ్రెస్‌ను పల్లెల్లో ప్రబలంగా నిలబెట్టుతున్నాయి.

**- బీఆర్ఎస్: గత పాలన అనుభవంతో పోటీ...**

అడ్డగోలు హామీలు,మాయమాటలు చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేసిందని."చదువుకున్న విద్యావంతులు పోలింగ్ రోజు బయటకు వచ్చి సరైన నిర్ణయం తీసుకోవాలి. ప్రజా వ్యతిరేక కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేయాలి.రైతు నుండి విద్యార్థి వరకు,మహిళ నుండి ఉద్యోగి వరకుఎవ్వరికీ న్యాయం చేయలేదు. సమాజంలోని ప్రతి వర్గం కాంగ్రెస్ పార్టీ యొక్క మోసాన్ని గుర్తించింది".బిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాల పరిపాలన అభివృద్ధి, సంక్షేమ కార్యక్ర మాలతో పాటు రెండేళ్ల కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలు, వారు చేసిన ఎన్నికల హామీల అమలు ద్రోహాన్ని దృష్టిలో ఉంచుకొని ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు.



**- బీజేపీ-కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై విమర్శలు..**

కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ నేతలు అవినీతి,పథకాల అమలులో పొరపాట్లు, పారదర్శకత లోపం వంటి విషయాల్లో తప్పిదాలు చూపిస్తూ విమర్శలు చేస్తూ ప్రజల ముందుకు వాచీ చేస్తున్నారు.పంచాయతీ ఎన్నికలను ఉపయోగించి గ్రామస్థాయి నాయకత్వాన్ని పెంపొందించి, తమ బలోపేతించుకోవాలని వ్యూహం రూపొందిస్తోంది.బీజేపీ వర్గాలు తమ పాలనలో ప్రజలకు ప్రయోజనాలు,అందించిన పథకాలను ప్రముఖంగా ప్రచారం చేస్తూ, కాంగ్రెసు ప్రభుత్వాల వైఫల్యాలను నిరూపించుకోవాలని ప్రయత్నిస్తున్నాయి.

**- ఓటర్ల ఆలోచన...**

అయితే, గ్రామీణ ఓటరు ఆలోచన ఎలా ఉన్నా, స్థానిక సమస్యలే అధిక స్థాయిలో ఈ పంచాయతీ ఎన్నికలను ప్రభావం చేయనున్న ప్పటికీ, అందుకు అనుగుణంగా వ్యూహాలు రచించే యోచనలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు ఉన్నాయి. స్థానిక పరిస్థితులను బట్టే సర్పంచ్, వార్డు మెంబర్ అభ్యర్థుల ఎంపిక ఉండాలని పార్టీలు ఇప్పటికే కింది క్యాడర్‌కు సంకేతాలు పంపాయి. ఈ దిశగా అన్ని పార్టీలు గెలుపు గుర్రాల కోసం వెతుకులాట ప్రారంభించాయి. దీంతో గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది.

# మున్సిపల్ ఆఫీస్‌లో భారీగా అవినీతి, అక్రమాలు...

(మొదటి పేజి తరువాయి)

ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగుల ద్వారా భారీగా డబ్బులు వసూలు చేసి అక్రమాలకు పాల్పడుతున్నారని విమర్శలు ఉన్నాయి.

**- మున్సిపల్ కార్యాలయంలో ప్రతి పనికి బహిరంగంగా వసూలు..?**

కోరుట్ల నియోజకవర్గంలోని కోరుట్ల, మెట్‌పల్లి మున్సిపల్ కార్యాలయల్లో అధికారులు ఇష్టా రాజ్యంగా పాలన చేస్తున్నారని విమర్శలు ఉన్నాయి. మున్సిపల్ కార్యాలయంలో పనిచేసే అధికారులు ప్రతి పనికి బహిరంగంగా ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి . మున్సిపల్ అధికారులు, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులతో ప్రజల నుంచి డబ్బులు వసూలు చేయిస్తున్నారని తెలిసింది. అధికారులకు నగదు డబ్బులు ముడితేనే పనులు చేస్తున్నారు. మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్యం, తాగునీరు సమస్యలు నెలకొన్నా అధికారులు పట్టించు కోవడం లేదు. పారిశుద్ధ్య పనులు కొన్ని వార్డుల్లోనే చేస్తున్నారు. పారిశుధ్యం పనులు చేయాలని ప్రజలు కోరినా అధికారులు పట్టించుకోవడం లేదు. వర్షాలు కురవడంతో మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తుందని వెంటనే మురికి కాలువల్లో ఉన్న చెత్తను తొలగించాలని ప్రజలు కోరినా చర్యలు తీసుకోవడం లేదు. మున్సిపల్ లో వాణిజ్య భవనాల నిర్మాణం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోవడం లేదు, ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నిర్మాణాలు జరిగినా చర్యలు తీసుకోవడం లేదు. అనుమతుల్లో సెట్ బ్యాక్ లు చూపిస్తూ ఇష్టరీతిగా నిర్మాణం చేపట్టిన పట్టించుకోవడం లేదు. క్షేత్రస్థాయిలో ఎక్కడ నిర్మాణాలు పరిశీలించడం లేదు. మున్సిపల్ లో పనిచేసే టౌన్ ప్లానింగ్ అధికారులు అందినకాడికి దోచుకుంటున్నారు. ప్రభుత్వం నిబంధనలో ఉన్న లొసుగులను ఆసరాగా తీసుకొని అధికారులు నిబంధనలకు వ్యతిరేకంగా నిర్మాణాలు చేస్తున్న వారి నుంచి అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారు.

**- రెవెన్యూలో ప్రతి పనికి డబ్బులు వసూలు?**

మున్సిపల్ కార్యాలయంలో ఉన్న రెవెన్యూ విభాగంలో ప్రతి పనికి డబ్బులు వసూలు చేస్తున్నారు. కొత్తగా నిర్మాణమైన ఇండ్లకు పన్నులు వేసే దగ్గర నుంచి రీవాల్యుయేషన్ పేరు మార్పులు, తదితర వాటికి అధికారులు భారీగా డబ్బులు వసూలు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పనికి ఒక గడువు విధించిన అధికారులు ఇక్కడ అమలు చేయడం లేదు. మున్సిపల్‌కు రావాలసిన ఆదాయాన్ని సిబ్బంది పక్కదారి పట్టిస్తున్నారు. మ్యుటేషన్ కోసం రెవెన్యూలో భారీగా డబ్బులు వసూలు చేస్తున్న అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. అవినీతికి కేంద్రంగా మున్సిపల్ కార్యాలయాలు మారిపోయాయి.

**- ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ లోపం..!**

మున్సిపల్‌కు పాలకమండలి లేకపోవడంతో ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ సరిగా చేయకపో వడంతో మున్సిపల్ కార్యాలయంలో పనిచేసే అధికారులు అవినీతి అక్రమాలకు పాల్పడుతు న్నారు. ప్రజా ప్రతినిధులు లేకపోవడంతో అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. క్షేత్రస్థాయిలో ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ లేకపోవడం, రికార్డులు పరిశీలన చేయకపో వడంతో అవినీతి అక్రమాలు పెరిగిపోతున్నాయి.

**- విజిలెన్స్ కు ఫిర్యాదులు.. దాడులు..**

నియోజకవర్గం లోని కోరుట్ల మున్సిపల్ లో అన్ని శాఖలలో అధికారులు అవినీతికి పాల్పడుతున్నారని పలువురు విజిలెన్స్ అధికారులకు పిర్యాదు చేయగా గత మూడు రోజుల క్రితం విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఇదిలా ఉండగా మెట్‌పల్లి మున్సిపల్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి పై విచారణ చేపట్టాలని కొందరు విజిలెన్స్ కు పిర్యాదు చేసినట్లు తెలుస్తుంది. రెండు రోజుల క్రితం బీజేపీ నేతలు మున్సిపల్ లో అన్ని శాఖలలో జరుగుతున్న అవినీతి పై విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేపట్టాలని నిర్వహించిన ప్రెస్ మీట్ ఇందుకు బలాన్ని చేకూరుస్తుంది.

# జైలులో అభ్యర్థి.. భార్య నామినేషన్

**- చర్చనీయాంశంగా మారుపాక గ్రామ సర్పంచ్ స్థానం**

**సూర్య, వేములవాడ**



వేములవాడ అర్బన్ మండలం మారుపాక గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా జైలు నుండే ఓ వ్యక్తి నామినేషన్ వేసిన విషయం చర్చనీ యాంశంగా మారింది. వివరాల్లోకి వెళితే మారుపాక గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానం ఎస్సీ జనరల్ కావడంతో గ్రామానికి చెందిన బూర బాబు తరపున తన భార్య బూర వజ్రమ్మ సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. ఓ కేసు విషయమై గత కొన్ని రోజులుగా జగిత్యాల్లో జైల్లో ఉన్న బూర బాబు తన భార్యను ఆదివారం నామినేషన్ పత్రాలతో జైలు వద్దకు పిలిపించుకొని సంతకాలు చేసి ఇవ్వడంతో తన భార్య నామినేషన్ దాఖలు చేశారు. ఈ విషయం వేములవాడ నియోజకవర్గంలో హాట్ టాపిక్ గా మారింది. బూర బాబు భార్య బూర వజ్రమ్మ వేములవాడ అర్బన్ ఎంపీపీగా బిఆర్ఎస్ ప్రభుత్వంలో కొనసాగింది. ఏది ఏమైనా జైలు నుండి వచ్చి ప్రచారంలో పాల్గొంటారా, తన తరఫున ప్రచారం నిర్వహించి జైలు నుండే గెలుస్తారా అనే విషయం తెలియాల్సిఉంది.

# ఎన్నికల విధుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజి తరువాయి)

అన్నారు.తిమ్మాపూర్ మండలంలోని నుస్తులాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో నుస్తులాపూర్, రామకృష్ణ కాలనీ, ఇందిరానగర్ పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ ప్రక్రియను, కొత్తపల్లి గ్రామపంచాయతీలో కొత్తపల్లి, రేణిగుంట పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల ప్రక్రియను కలెక్టర్ తనిఖీ చేశారు. నామినేషన్ పత్రాలను, రిజిస్టర్లను పరిశీలించారు.జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, అప్పీళ్ళ పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటి చేసే అభ్యర్థుల ప్రకటన పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. సర్పంచ్ అభ్యర్థి, వార్డు సభ్యుల నామినేషన్ దాఖలును రోజు వారిగా ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. అభ్యర్థుల అన్ని వివరాలు నామినేషన్ పత్రాలలో పూర్తిగా నమోదు చేసేందుకు హెల్ప్ డెస్క్ లో అవగాహన కల్పించాలని, సందేహాలు నివృత్తి చేయాలని అన్నారు. ప్రతి చిన్న అంశాన్ని అనుమానాలకు తావులేకుండా పూర్తి స్థాయిలో అభ్యర్థులకు వివరించాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళికి లోబడి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా పగడ్బందీగా ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని, క్షేత్ర స్థాయిలో ఎన్నికల సిబ్బంది పనితీరును పర్యవేక్షించాలని ఆదేశించారు.

# వెంకట్రావుపల్లి గ్రామ సర్పంచ్ ఏకగ్రీవం...??

**- శివాలయ అభివృద్ధికి 25.25 లక్షల విరాళం**

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మండలం వెంకట్రావుపల్లి గ్రామ సర్పంచ్ పదవి ఏకగ్రీవం అవుతున్నట్లు తెలిసింది. సోమవారం గ్రామస్తులంతా సమావేశమై గ్రామ అభివృద్ధి కోసం ఎవరు కృషి చేస్తారో వారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని తీర్మానించుకున్నారు. సర్పంచ్ పదవి ఓసి జనరల్ కు కేటాయించడంతో పత్తి కృష్ణారెడ్డి, కన్నెబోయిన శ్రీనివాస్ యాదవ్, కన్నెబోయిన మహేందర్ యాదవ్, కన్నెబోయిన విజే%శీ%దర్, ఆవుల సంపత్ లు పోటీ పడ్డారు. వీరిలో కృష్ణారెడ్డి శివాలయ అభివృద్ధికి గాను 25.25 లక్షల రూపాయలు ఇవ్వడానికి ముందుకు రావడంతో మిగతా వారు గ్రామాభివృద్ధి కోసం పోటీకి దూరంగా ఉంటానని తెలిపారు. దీంతో కృష్ణారెడ్డి ఏకగ్రీవం కానున్నారు.

# కలప దొంగలు ఇక కటకటాల్లోనే...

**సూర్య జగిత్యాల**

జిల్లాలో కలప దొంగలను పట్టుకునేందుకు అటవీశాఖ అధికారులు చేపట్టిన ప్రత్యేక చర్యలు సత్ఫలితాలనిస్తున్నాయి. జిల్లా ఆటవీశాఖ అధికారి రవి ప్రసాద్ జిల్లా వ్యాప్తంగా కలప దొంగలను పట్టుకునేందుకు అక్రమ కలప రవాణా నిరోధించేందుకు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. దీనిలో భాగంగా కలప స్మగ్లర్లను పట్టుకునే కోణంలో ప్రత్యేక శిక్షణ పొందిన జాగిలం తో అటవీ శాఖ అధికారులు కలప దొంగల వేట ప్రారంభించారు. జిల్లాలో అత్యధికంగా ఆటవి ప్రాంతాలు ఉన్న రాయికల్ రేంజ్ పరిధిలో అత్యంత విలువైన నాణ్యమైన టేకు కలప లభ్యమవుతుంది. దీనికి ప్రస్తుతం మార్కెట్లో అత్యధిక స్థాయిలో ఈ ప్రాంతంలోని కలపకు ధర పలుకుతుండడంతో స్మగ్లర్లు ఈ ప్రాంతంలోని వన సంపదను కొల్లగొట్టేందుకు నిత్యం ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ఇటీవలి కాలంలో రాయికల్ రేంజ్ పరిధిలో గత మూడు నెలల కాలం నుండి జరుగుతున్న పలు చెట్ల నరికివేత, కలప స్మగ్లింగ్ వ్యవహారాలను సీరియస్‌గా తీసుకున్న అధికారులు కలప స్మగ్లర్ల ఆట కట్టించేందుకు డాగ్ స్క్వాడ్ ను రంగంలోకి దించారు. రాయికల్ మండలం బోర్నపల్లి గ్రామ శివారులో గల అటవీ ప్రాంతంలో దాదాపు 1,82,000 విలువైన టేకు చెట్లను దొంగలు నరికి తరలించిన విషయం సవాల్ గా తీసుకున్న అధికారులు ఈ క్రమంలో కలప దొంగలను పట్టుకునేందుకు డాగ్ స్క్వాడ్ తో తనిఖీలు ప్రారంభించారు. అటవీ శాఖ జాగిలం కలప దొంగల ఆచూకీ కనిపెట్టాయి. అధికారులు దొంగలను అదుపులోకి తీసుకొని అటవీశాఖ చట్టం 20/21 సి కింద ప్రకారం సెక్షన్ ప్రకారం కేసులు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు. ఈ సందర్భంగా జిల్లా అటవీ శాఖ అధికారి రవి ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో అత్యధికంగా రాయికల్, బీర్పూర్, సారంగాపూర్ మండలంలోని ప్రాంతాల్లోనే నాణ్యమైన కలప లభిస్తోందని, ధర్మపురి రేంజ్ పరిధిలో తర్వాతి స్థానాల్లో ఫారెస్ట్ ఉందని అన్నారు. డాగ్ స్క్వాడ్ తో దొంగలు ఎట్టి



పరిస్థితులలో తప్పించుకునే అవకాశాలు లేవని స్మగ్లర్లను పట్టుకొని చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకొని కటకటాల్లో కి పంపిస్తామని డి ఎఫ్ ఓ హెచ్చరించారు. రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతాల్లో కలప అక్రమ నరికివేతలకు సంబంధించి సమాచారాన్ని తమకు అందించాలని డిఎఫ్ఓ రవి ప్రసాద్ ప్రజలను కోరారు.



నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

మంగళవారం 2 డిసెంబర్ 2025


# సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే

## - జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

**సూర్య రాజన్న సిరిసిల్ల**

ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి బాధితులకు సత్వర న్యాయం చేయడానికే ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు.సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఎస్పీ 27 ఫిర్యాదులు స్వీకరించి, బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆయా పోలీస్ స్టేషన్ల అధికా



రులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు.పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాద పూర్వకంగా ప్రవర్తించి, ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలిగేలా చూడాలని అన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని తెలిపారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ వెల్లడించారు.

# కేంద్రం నిధులతోనే గ్రామ పంచాయితీలు అభివృద్ధి

## - కేంద్ర నిధుల కోసమే సర్పంచ్ ఎన్నికలు - బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి

**సూర్య గంభీరావుపేట**

కేంద్ర ప్రభుత్వ నిధులతోనే పంచాయతీల అభివృద్ధి జరుగుతుందని, కేంద్రం నిధుల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం సర్పంచ్ ఎన్నికలు నిర్వహిస్తోందని, బిజెపి బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ నిధులు వెనక్కి పోకుండా ఉండడానికే ప్రభుత్వం రెండు సంవత్సరాలు అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తోందని ఆరోపించారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని, ఒక్క రూపాయి కూడా లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా చెప్పారని, అలాంటప్పుడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిస్తే గ్రామాలను ఎలా అభివృద్ధి చేస్తారని ఈ విషయాన్ని



ప్రజలు ఆలోచించాలని అన్నారు. గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ గ్రామ పంచాయితీలను ఏకగ్రీవం చేస్తే రూ.10 లక్షల రూపాయలు ఇస్తా అని ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఆరోపించారు. గ్రామపంచాయతీలను అభివృద్ధి చేసి అప్పుల పాలైన సర్పంచులకు బిల్లులు రాక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి నెలకొందన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు రైతులు మానేరు వాగులో చిక్కుకుంటే కేంద్ర ప్రభుత్వం సహాయంతోనే ఒడ్డుకు చేర్చామని, గంభీరావుపేట మండల కేంద్రం నుండి కోరుట్లపేట రోడ్డు వరకు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి ఎంపీ బండి సంజయ్ కుమార్ చొరవతో కేంద్రం నిధులతో రూ.17 కోట్లు మంజూరి చేశామని, మల్లారెడ్డిపేటకు వెళ్లే దారిలో మానేరు వాగుపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.7 కోట్ల నిధులు మంజూరు చేశామని మండల ప్రజలు బిజెపి బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు.. గ్రామీణ రోడ్లు పిఎం కిసాన్ నిధులు మరుగుదొడ్లు గ్రామీణ ఉపాధి హామీ పథకం వీధిదీపాలు స్మశాన వాటికల నిర్మాణం ఇతర అభివృద్ధి పనులు కేంద్రం నిధులతోనే కొనసాగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు కోడె రమేష్ జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ మండల ప్రధాన కార్యదర్శి తొట్ల మల్లేష్ యాదవ్ నాయకులు గంట అశోక్ పత్తి స్వామి రాజ్ వాజీదు హుస్సేన్ సర్వోత్తమ్ దేవేందర్ రాజులతో పాటు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

## - ఈవో ఎల్ రమాదేవి

**సూర్య,వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో రమాదేవి మాట్లాడుతూ లోక కళ్యాణం, విశ్వ శాంతికై స్వామివారికి అర్చకులచే పూజలు చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ఈవో కోడె మొక్కులు చెల్లించారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయని, భక్తుల శ్రేయస్సు కోసం ప్రత్యేక శాంతి హోమం నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు.



# మాజీ ఎంపీపీపై ఎన్నికల ఉల్లంఘన పిర్యాదు

**సూర్య, వేములవాడ**

వేములవాడ రూరల్ మండలం వట్టెంల గ్రామ సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న రంగు వెంకటేశం నామినేషన్ పత్రంలో తనపై నమోదు అయిన కేసులను ప్రకటించలేదని ప్రత్యర్థి అభ్యర్థి యామ రవీందర్ ఆరోపించారు.రంగు వెంకటేశంపై మొత్తం ఏడు క్రిమినల్ కేసులు ఉన్నప్పటికీ వాటిని నామినేషన్ దాఖలులో పొందుపరచకపోవడం ఎన్నికల నియమావళిని ఉల్లంఘించడం అవుతుందని రవీందర్ తెలిపారు. ఈ మేరకు ఆయన ఆర్డీవో రాధా బాయ్ కు వినతిపత్రం అందజేశారు.ఈ విషయాన్ని అత్యంత గంభీరంగా పరిగణించాల్సిందిగా, నిబంధనలకు విరుద్ధంగా సమాచారం దాచిన అభ్యర్థి నామినేషన్ను రద్దు చేయాలని ఎన్నికల అధికారులను కోరారు.



# భగవద్గీత పఠనంలో గోల్డ్ మెడల్...

**సూర్య, ముస్తాబాద్**

ముస్తాబాద్ మండలం ఆవునూర్ గ్రామానికి చెందిన కట్కం లావణ్య, ఏనుగు జ్యోతిలు మైసూరు రాష్ట్రంలో దత్తాశ్రమంలో శ్రీ గణపతి సచ్చి దయా నంద స్వామి చేతుల మీదుగా గోల్డ్ మెడల్ను అందుకున్నారు.భగవద్గీత పఠనం 700 శ్లోకాలను అక్షర దోషం లేకుండా పండితుల మధ్యన సరళంగా ఎక్కడ అడుగుతే అక్కడ తెలంగాణ భాషలో అర్థమయ్యే విధంగా చెప్పి మైసూర్ రాష్ట్రంలో తెలుగు భాషను చరిత్రలో నిలిచే విధంగా గుర్తు చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



# హీరాలాల్ తండా గ్రామ సర్పంచ్ కోసం ఏక గ్రీవ తీర్మానం

## - సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు మెంబర్స్ సైతం ఏకగ్రీవం కోసం గ్రామస్థుల తీర్మానం

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం హిరలాల్ తండా గ్రామ సర్పంచ్ కోసం గ్రామస్థులు సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని తీర్మానించుకున్నారు. హిరలాల్ తండా గ్రామానికి చెందిన భూక్యా పద్మ-దేవ్ సింగ్ ఉపసర్పంచ్గా అజ్మీరా కిషన్తో పాటు 6వార్డులకు ఏకగ్రీవంగా ఎన్నుకొనున్నట్లు గ్రామస్థులు తెలిపారు.

# అయ్యప్ప సేవలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య,వేములవాడ**

వేములవాడ పట్టణంలోని అయ్యప్ప స్వామి నిత్యాన్నదాన ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు అన్నదాన కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.



# ప్రభుత్వ విప్ వాహనాన్ని తనిఖీ చేసిన చెక్ పోస్టు అధికారులు

**సూర్య రుద్రంగి**

తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల నింబంధనల ప్రకారం రుద్రంగి మండల కేంద్రంలో జిల్లా సరిహద్దు చెకో పోస్టు వద్ద అధికారులు సోమవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కాన్వయ్ ని ఆపి వాహనాలను తనిఖీ చేశారు. పంచాయతీ ఎన్నికల సందర్భంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉన్న నేపథ్యంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వాహనాన్ని ఆపి క్షుణ్ణంగా పరిశీలించడం జరిగిందని అధికారులు తెలిపారు.



# కాంగ్రెస్ పార్టీలో జోరుగా చేరికలు

## - స్వాగతం పలికిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య, వేములవాడ**

వేములవాడ రూరల్ మండలం ఎదురుగట్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ నాయకులు గడ్డ మైసయ్య సుమారు 20 మందితో సోమవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా, వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వాకులభరణం శ్రీనివాస్,మాజీ సర్పంచ్ సాయినేని కర్ణాకర్, గ్రామ శాఖ అధ్యక్షులు పొన్నం మల్లేశం, గంగ రెడ్డి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# కుల సంఘం పెద్దమనిషిగా కట్ట నరసయ్య

**సూర్య బోయినపల్లి**

మండలం తడగొండ గ్రామంలో మాదిగ కుల సంఘం సమక్షంలో నూతన కుల పెద్ద మనిషిగా కట్ట నర్సయ్యని సోమవారం అంబేద్కర్ సంఘం వద్ద సమావేశం ఏర్పాటు చేసుకొని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల సంఘం అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని తెలిపారు.కుల సంఘం సభ్యులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. కుల సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి డిసెంబర్ 3న మహాధర్నా

## - మహాధర్నా కరపత్రాలు ఆవిష్కరించిన జర్నలిస్టులు

## - ప్రభుత్వ నిర్లక్ష్యం పై జర్నలిస్టుల పోరుగర్జన

**సూర్య గంభీరావుపేట**


జర్నలిస్టులకు ఇవ్వాల్సిన అక్రిడేషన్ కార్డులు, ఆరోగ్య బీమా ఇళ్ల స్థలాలతో పాటు పలు సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా డిసెంబర్ 3న హైదరాబాద్లోని మాసబ్ ట్యాంక్ దగ్గర రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్ కార్యాలయం వద్ద తలపెట్టిన మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ పిలుపునివ్వడంతో మండల ఐజేయు సభ్యులు సోమవారం మండల కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే ఐజేయు అధ్యక్షుడు రహీం, సభ్యులు పాపగారి యాదగిరి గౌడ్ ఎర్ర శ్రీనివాస్,బొంగు మల్లేశం యాదవ్,అర్జున్ రెడ్డి, అరిగె రమేష్, పల్లె శ్రీనివాస్, సిరిపురం అంజయ్య, చేపూరి సంతోష్ చారి, షబ్బీర్, గుడి కాడి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# ఎయిడ్స్‌కు చికిత్స కంటే నివారణే మేలు

## - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




డిసెంబర్ 1వ తేదీన ప్రపంచ ఎయిడ్స్ వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుంచి కొత్త బస్టాండ్ మీదుగా గవర్నమెంట్ మెడికల్ కాలేజీ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని కలెక్టరేట్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధికి చికిత్స కంటే నివారణే మేలని తెలిపారు. దేశంలో 140 కోట్ల ప్రజలకు అవగాహన కల్పించడానికి దేశ వ్యాప్తంగా ఈ రోజు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, దీంట్లో భాగంగానే జిల్లాలో ర్యాలీని నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. జిల్లా ప్రజలందరికీ ముఖ్యంగా యువత ఎట్టి పరిస్థితుల్లో ఈ వ్యాధి బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని, మిమ్మల్ని మీరు కాపాడుకుంటూ మీ కుటుంబాన్ని కాపాడాలని సూచించారు. సమాజాన్ని, ప్రభుత్వాన్ని కాపాడాల్సిన బాధ్యత మీపై ఉందని, అదే విధంగా మీ వ్యక్తిగత ఆరోగ్యం కూడా కాపాడుకోవాలని సూచించారు. అనంతరం మెడికల్ కాలేజీలో నీ ఆడిటోరియంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సునీల్ కుమార్ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం జి కృష్ణమూర్తి ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. జిల్లా ఎయిడ్స్ క్షయ వ్యాధి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి వాటి లక్షణాల గురించి ప్రజల్లో విస్తృతమైన అవగాహన కల్పించా లని సూచించారు. మన జిల్లాలో దాదాపు 2573 మంది వరకు వ్యాధిగ్రస్తులకు ఏఆర్‌టి చికిత్స అందిస్తున్నామని తెలిపారు. ఈ సంవత్సరంలో 83 మంది ఎయిడ్స్ బారిన పడ్డారని అందులో 6 గురు గర్భవతులకు డెలివరీ చేశామని తెలిపారు. అనంతరం క్విజ్ కాంపి టీషన్ ఎస్సే రైటింగ్‌లలో గెలుపొం దిన విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. పలువురు వక్తలు ఎయిడ్స్ వ్యాధి గురించి విపులంగా చర్చించారు. మెరుగైన వైద్య సేవలు అందించిన సిబ్బందికి కూడా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధి కారి డాక్టర్ ప్రమోద్ కుమార్, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఏ శ్రీనివాస్,ఐఎంఏ జనరల్ సెక్రెటరీ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి డాక్టర్ సుధీర్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్, వైద్య సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# అనుమతి లేకుండా నామినేషన్ కేంద్రాల్లోకి రావద్దు

## - గ్రామ పంచాయితీ నామినేషన్ల కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పి అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల**



రెండవ విడత సర్పంచ్ ఎన్నికల నామినేషన్ల సందర్భంగా జిల్లాలోని రాయికల్ మండలం ఆలూరు, సారంగాపూర్ మండలంలోని లచక్క పేట గ్రామంలోని సర్పంచి ఎన్నికల అభ్యర్థుల నామినేషన్ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సందర్శించారు. నామినేషన్ల ప్రక్రియను అక్కడి అధికారులతో అడిగి తెలుసుకుని నామినేషన్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. నామినేషన్ కేంద్రాల వద్ద ఉన్న పోలీసు సిబ్బందికి ఎన్నికల నిబంధనల ప్రకారం 100 మీటర్ల పరిధి నిబంధనలను అమలు చేయాలని నామినేషన్ కేంద్రాల్లోకి అనుమతి లేకుండా వ్యక్తులను పంపవద్దని అన్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళిని కచ్చితంగా పాటించాల్సి ఉంటుందని అన్నారు. ఎస్పి వెంట డీఎస్పీ రఘు చందర్, రూరల్ సీ.ఐ సుధాకర్, ఎస్.ఐలు సుదీర్ రావు, గీత సిబ్బంది, తదితరులున్నారు.



# భవిషత్ తరాల కోసమే నూతన విద్యుత్ ప్రాజెక్టులు

## - మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



భవిషత్ తరాల కోసమే నూతన విద్యుత్ ప్రాజెక్టులు అని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాలలోని ఇందిరా భవన్‌లో సోమవారం ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చీరల పంపిణీపై ఎన్నికల సంఘం నిర్ణయం పునః సమీక్షించాలని, చీరల పంపిణీ కొనసాగుతున్నదని, పంపిణీకి ఎన్నికల సంఘం అనుమతి ఇవ్వాలి అన్నారు. ప్రజా పాలన ఉత్సవాలు అడ్డుకునే ప్రయత్నం ప్రతిపక్షాలు మానుకోవాలి. ప్రతిపక్షాలు నిర్మాణాత్మకంగా వ్యవహరించాలి అన్నారు. తెలంగాణ వ్యవసాయ ఆధారిత రాష్ట్రం. ఉచిత విద్యుత్ అమలుతో వ్యవసాయం విద్యుత్ అధిక వినియోగం అవసరం అని రాష్ట్ర విభజనలో రాష్ట్రంపై భారం వేయకుండా కేంద్రం 2400 మెగా వాట్స్ కేటాయించింది. యాదాద్రి కన్నా రామగుండంలో విద్యుత్ నిర్మాణ వ్యయం తగ్గుతుంది. ప్రస్తుత విద్యుత్ యూనిట్ ధర..భవిషత్ ధరతొ పోల్చడం ఏమిటి అన్నారు. పట్టణంలో అనుమతులకు భిన్నంగా నిర్మించిన నిర్మాణాలు తొలగించాలి అని అన్నారు.

## ఫంక్షన్ హాల్‌ను ప్రారంభించిన ప్రభుత్వ విప్

**సూర్య-కథలాపూర్**



మండల కేంద్రంలో సోమవారం శ్రీ మల్లికార్జున ఫంక్షన్ హాల్‌ను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం ఎస్ ఎస్ ఎం ఫంక్షన్ హాల్ నిర్వాహకులకు ప్రభుత్వ విప్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పుంద్ర నారాయణ రెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఆదరించండి... అభివృద్ధి చేస్తాను...

**సూర్య మల్లాపూర్**



ఆదరించి...అధిక మెజార్టీతో గెలిపించండి రేగుంట గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తాను అని బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి తీట్ల లహరి రాజేష్ అన్నారు. ఈ సందర్భంగా లహరి మాట్లాడుతూ నిస్వార్థంగా గ్రామాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ప్రజల్లో మమేకమై ఎల్లప్పుడూ అందుబాటులో వుంటానన్నారు. ఈ స్థానిక ఎన్నికల్లో తనను ఆదరించి సర్పంచ్‌గా గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

## లలితమాత ఆలయంలో డీసీసీ అధ్యక్షుడీ పూజలు

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల రూరల్ మండలం పొలాస లలితామాత ఆలయంలో జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య పూజలు నిర్వహించారు. పొలాస గ్రామానికి చెందిన నందయ్యను కాంగ్రెస్ అధిష్టానం జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియామకం చేయగా సోమవారం 108 శ్రీచక్ర సహిత లలితమాత ఆలయానికి సతీమేతంగా చేరుకోగా పూజారి గోత్రనామాధులతో అర్చన చేసి ఆశీర్వధించారు. అనంతరం నందయ్య లలితమాతకు ప్రత్యేకపూజలు చేశారు. ఆలయం పక్షాన నందయ్యాను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నలుమాసు గంగాధర్, మాజీ సర్పంచ్ గాజంగి భారతి,చెల్లం సత్తయ్య తదితరులున్నారు.

## గ్రీవెన్స్ డే అర్జీ దారులకు సత్వర న్యాయం అందించాలి

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**సూర్య జగిత్యాల**



ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ అశోక్ కుమార్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 5 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడారు. వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

## ఫ్రీడమ్ సన్ ఫ్లవర్ ఆయిల్ కంపెనీ ఆధ్వర్యంలో కొండగట్టు అగ్ని ప్రమాద బాధితులకు చేయూత

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ఫ్రీడమ్ సన్ ఫ్లవర్ ఆయిల్ కంపెనీ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కొండగట్టు అగ్ని ప్రమాద బాధితులకు సోమవారం రూ. 40 వేల విలువగల దుస్తులను కంపెనీ ప్రతినిధులు అందజేశారు. ఈ సందర్భంగా కంపెనీ ఏఎస్ఎం రమేష్ కుమార్ , సిఎఫ్ఏ ఏజెంట్ వూటూరి నవీన్ కుమార్ మాట్లాడుతూ రెండు రోజుల క్రితం కొండగట్టులోని బొమ్మలు, పూజ సామాగ్రి అమ్ముకునే దుకాణాలు ప్రమాదవశాత్తు పూర్తిగా కాలిపోవడం చాలా బాధాకరం. ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో పలు కుటుంబాలు సర్వస్వం కోల్పోయిన విషయాన్ని తెలుసుకున్న ఫ్రీడం సన్ ఫ్లవర్ ఆయిల్ ఎండి ప్రదీప్ చౌదరి, అక్షయ చౌదరి, వైస్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డిలు స్పందించి ఫ్రీడమ్ ఆయిల్ తరపున కొండగట్టు ప్రమాద బాధితులకు సహాయ సహకారాలు అందించాలని సూచించడంతో ఈరోజు ఫ్రీడమ్ సంస్థ ఆధ్వర్యంలో కొండగట్టు బాధితులకు సహాయ సహకారాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంతోష్, రాజశేఖర్, రాంబాబు, రాకేష్, వామన్,సాయి తదితరులు పాల్గొన్నారు.





నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

పెద్దపల్లి

మంగళవారం 2 డిసెంబర్ 2025 5

# మంత్రి కోమటిరెడ్డిని వెంటనే భర్తరఫ్ చేయాలి

## - అఖిల భారత యాదవ మహాసభ యువజన విభాగం ప్రతినిధులు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మంత్రివర్గం నుంచి వెంటనే భర్తరాఫ్ చేయాలని అఖిల భారత యాదవ యువజన సంఘం ప్రతినిధులు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని యాదవ భవన్ లో జిల్లా అధ్యక్షుడు అట్ల సాగర్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన పత్రిక సమావేశంలో అఖిల భారత యాదవ మహాసభ పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంధనవేణి రాజేందర్ యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చీలారపు పర్వతాలు యాదవ్, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవులు మాట్లాడుతూ నల్గొండ జిల్లా తిప్పర్తి మండలం ఎల్లమ్మ గూడెం గ్రామంలో యాదవ కుటుంబంకు చెందిన మామిడి లక్ష్మి, మామిడి గిరి యాదవులపై మంత్రి అనుచరుడు ఉట్కూరి సందీప్ ప్రవర్తించిన అనాగరిక ఘటనను ముక్తకంఠంతో ఖండిస్తున్నామన్నారు. నిందితులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే యాదవుల తరఫున పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టి, వారికీ బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఇట్టి సంఘటనలను ప్రోత్సహిస్తున్న ఆ జిల్లా మంత్రి కోమిటిరెడ్డి వెంకటరెడ్డిని వెంటనే మంత్రివర్గం నుంచి భర్తరఫ్ చేయాలని, పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని కాంగ్రెస్ పార్టీని, రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే ఏ సంఘటనలకు పాల్పడతారో ఆ సంఘటనలతోటే వారికి ప్రతి చర్యగా బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ అవమాన సంఘటనకు బాధ్యత వహించి ఆ అభ్యర్థిని ఏకగ్రీవంగా సర్పంచ్ గా ప్రకటించాలని కోరారు. రాష్ట్రంలో తిరుగులేని శక్తిగా యాదవులు ఎదుగుతున్న క్రమాన్ని తట్టుకోలేక ఇలాంటి చిల్లర ఘటనలకు పాల్పడుతున్నారని ఇకముందు ఏ సందర్భంలో అయినా ఎవరైనా ఇలాంటి దాడులకు పాల్పడితే అదే దాడితో వారికి బుద్ధి చెప్తామని దీనికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పోసాని శ్రీనివాస్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని లక్ష్మణ్ యాదవ్, జిల్లా కార్యదర్శి దారవేణి పోచం యాదవ్, మంద భాస్కర్ యాదవ్, రామగుండం యాదవ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల రాజేష్ యాదవ్, గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు దాడి చంద్రమౌళి యాదవ్, యువజన విభాగం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తమ్మినవేని కుమార్ యాదవ్ ప్రధాన కార్యదర్శి నాగరాజు యాదవ్, జిల్లా నాయకులు దారవేణి రాజు యాదవ్, గట్టయ్య యాదవ్, కేశవులు యాదవ్, సత్యం యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రేతర కార్మికులతో నాణ్యత లోపం

## - జిల్లా గౌరవ అధ్యక్షులు తాండ్ర సదానందం - జిల్లా అధ్యక్షుడు కల్లెపెల్లి రవి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



రాష్ట్రేతర, ఇతర జిల్లాల నుంచి వస్తున్న మార్బుల్ అండ్ టైల్స్ కార్మికుల వల్ల పనుల్లో నాణ్యత లోపాలు ఎదురవుతున్నాయని శ్రీ రాజరాజేశ్వర మార్బుల్ అండ్ టైల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కల్లెపెల్లి రవి ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని యూనియన్ కార్యాలయంలో అసోసియేషన్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు తాండ్ర సదానందం,జిల్లా అధ్యక్షుడు కల్లెపల్లి రవి భవన యజమానులకు, కార్మికులకు కీలక అంశాలను వెల్లడించారు. యూనియన్‌లో పనిచేసే ప్రతి కార్మికుడు తప్పనిసరిగా యూనియన్ గుర్తింపు కార్డు తీసుకోవాలని, ప్రతి నెలా సమావేశం నిర్వహించుకోవాల్సిన అవసరం ఉందని తాండ్ర సదానందం స్పష్టం చేశారు.ప్రధానంగా,యూనియన్ నిర్ణయించిన ధరలకు మాత్రమే పనులు చేయాలి తప్ప,ఆ ధరలను తగ్గించి పని చేయడం వలన నాణ్యత లోపిస్తుందని ఆయన హెచ్చరించారు. ఇంటి యజమానులు తక్కువ రేటుకు పనిచేసే వారిని ఆశ్రయిస్తే భవిష్యత్తులో రిపేర్లకు గురికావాల్సి వస్తుందని తెలిపారు. ఈ సమస్యను నివారించేందుకు వచ్చే జనవరి 2026 మాసం నుంచి మార్బుల్ పనులకు కొత్త ధరలను యూనియన్ నిర్ణయిస్తుందని,ఆ ధరల ప్రకారమే యజమానులు పనులు చేయించుకోవాలని కోరారు. పని ఇచ్చేటప్పుడు కార్మికుల వద్ద యూనియన్ కార్డు ఉందా లేదా అని పరిశీలించాలని, యూనియన్ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించి, తక్కువ ధరలకు పని చేయించుకుంటే తలెత్తే సమస్యలకు యూనియన్ బాధ్యత వహించదని ఆయన స్పష్టం చేశారు.జిల్లా అధ్యక్షుడు జిల్లా అధ్యక్షుడు కల్లెపల్లి రవి మాట్లాడుతూ రాష్ట్రేతర మరియు ఇతర జిల్లాల నుంచి వస్తున్న కార్మికుల వల్ల నాణ్యత లోపాలు ఎదురవుతున్నందున, రాజరాజేశ్వర అసోసియేషన్ యొక్క యూనియన్ కార్డు ఉన్నవారికి మాత్రమే ఇంటి పనులు అప్పగించాలని భవన యజమానులకు విజ్ఞప్తి చేశారు.ఇంటి ఇంటీరియర్ పనిలో నాణ్యత చాలా ముఖ్యమని,లక్షల రూపాయలు వెచ్చించి ఇల్లు కట్టుకునే యజమానులకు లోపాలు ఉన్న పనుల వల్ల ఇబ్బంది కలగకూడదని అన్నారు. ఇటీవల పని నాణ్యత సరిగా లేదని ఫిర్యాదులు అందాయని,యూనియన్‌లో లేని కార్మికులు సగం పనులు చేసి విడిచిపెట్టి వెళ్తున్నారని ఆయన వివరించారు.యూనియన్ కార్డు లేనివారి విషయంలో అసోసియేషన్ ఎలాంటి చర్యలు తీసుకోదని స్పష్టం చేస్తూ, రాబోయే రోజుల్లో,కార్డు లేని కార్మికులు పూర్తి చేసిన భవనాలకు నిర్వహణ పని తమ యూనియన్ సభ్యులు చేయరని, చేయనివ్వరని కరాఖండిగా హెచ్చరించారు.ఇంటి యజమానులు ఇబ్బందికరమైన పరిస్థితులను ఎదుర్కోకుండా ఉండేందుకు ఈ నిబంధనలను తప్పక పాటించాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా కల్లెపెల్లి మోహన్,సంయుక్త కార్యదర్శి దొమ్మటి రాజేష్, ఉపాధ్యక్షులు గడ్డం మధు,కోశాధికారి గడ్డం తిరుమల్,సహాయ కోశాధికారి లోకేష్ మీనా, ప్రచార కార్యదర్శి మిరియాల రవీందర్ రావుతో పాటు యూనియన్ నాయకులు,కార్మికులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యం గా పనిచేయాలి

**- ఎమ్మెల్యే విజయ రమణ రావు**

**సూర్య ఎలిగేడు**

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యం గా మనమంతా పని చేయాలిసి ఉంటుందని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు అన్నారు. శనివారం రాత్రి మండలం లోని శివపల్లి లో ఎలిగేడు, సుల్తానాబాద్ మండలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుల తో సమావేశామై వారికీ దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడారు.కాంగ్రెస్ నాయకులందరూ కలిసికట్టుగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపు నిచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామగ్రామాన వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గెలుపు కోసం కష్టపడాలని అలాగే ప్రతిపక్షాలు అవలంబించే తీరును ప్రజలకు ఎప్పటికప్పుడు తెలుపుతూ చైతన్యంగా ఉండాలని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి కోసం కట్టుదిట్టంగా పని చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, సింగిల్ విండో చైర్మన్లు, డైరక్టర్లు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి

**- ఎమ్మెల్యే విజయ రమణారావు**

**సూర్య-సుల్తానాబాద్**



స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులందరూ కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం సైనికుల్లా పని చేయాలని, ప్రతీ ఒక్క కార్యకర్త సమన్వయంతో కలిసికట్టుగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో అనుసరించాల్సిన వ్యూహంపై కోసం సుల్తానాబాద్ మండల కాంగ్రెస్ నాయకులతో ఆయన నివాసంలో సమీక్షా సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామగ్రామాన వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గెలుపు కోసం కష్టపడాలని, అలాగే ప్రతిపక్షాలు అవలంబించే తీరును ప్రజలకు ఎప్పటికప్పుడు తెలుపుతూ చైతన్యంగా ఉండాలని అన్నారు. కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, చిలుక సతీష్, సాయిరి మహేందర్, దన్నాయక్ దామోదర్ రావు, పన్నాల రాములు,జైపాల్ రెడ్డిలతోపాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ పరిపాలన అధికారిగా బాధ్యతలు స్వీకరించిన బండి ప్రకాష్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ పరిపాలన అధికారిగా బండి ప్రకాష్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కలెక్టరేట్ పరిపాలన అధికారిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు.

# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఓదెల హైస్కూల్ విద్యార్థిని

**సూర్య ఓదెల**

ఓదెల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్నటువంటి 10వ తరగతి విద్యార్థిని మేకల భాగ్యలక్ష్మి రాష్ట్రస్థాయి జూనియర్ కబడ్డీ పోటీలకు ఎంపిక కావడం జరిగింది. ఎంపికైన విద్యార్థినిని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అభినందించారు. పిడి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 2 నుంచి 5వ తేదీ వరకు నల్గొండలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో భాగ్యలక్ష్మి పాల్గొంటుందని తెలిపారు.

# నోబెల్ స్కూల్‌లో వ్యాసరచన పోటీలు

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలం లోని పెద్దకల్వల నోబెల్ స్కూల్ పేరెంట్ టీచర్ సమావేశంలో భాగంగా పిల్లల్ని పెంచడంలో తల్లిదండ్రుల పాత్ర అను అంశంపై వ్యాసరచన మరియు ఉపన్యాస పోటీలు నిర్వహించారు. పిల్లల పెంపకంలో కావాల్సిన మెలకువలను, సమాజ నిర్మాణంలో విద్యార్థులను భాగస్వాములను చేయడానికి ఉపాధ్యాయులతో పాటుగా తల్లిదండ్రుల పాత్ర కూడా ఎంతో ఉంటుందని కరస్పాండెంట్ మోహన్ రాజా అన్నారు. నోబెల్ స్కూల్ విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దడానికి తమ వంతు పాత్రగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని, విజేతలుగా నిలిచిన తల్లిదండ్రులకు బహుమతులను కరస్పాండెంట్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రణీత, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వైద్య సిబ్బంది, విద్యార్థులు ఎయిడ్స్‌పై ర్యాలీ

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల విద్యార్థులతో పాటు ప్రభుత్వ వైద్య సిబ్బంది సోమవారం ఎయిడ్స్‌పై మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ముఖ్య కూడలి వద్ద ఎయిడ్స్ గురించి వివరించారు. ఎయిడ్స్ ఎలా వస్తుంది, తీసుకోవలసిన జాగ్రత్తలు పలు విషయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం సునీత, హెచ్ఈఓ శ్రీనివాస్ వినీత్, హెల్త్ సూపరువైజర్ నీరజ, ఏఎన్ఎం సరోజన, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు కన్నీరు తుడిచిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి...

## - కరెంట్ షాక్‌తో చనిపోయిన ఎద్దుకు బదులుగా కొత్త ఎద్దును కొనిచ్చిన ఎమ్మెల్యే

**సూర్య, జమ్మికుంట రూరల్**

హుజురాబాద్ నియోజకవర్గంలో రైతులకు అండగా నిలుస్తూ, వారి సమస్యలను దగ్గరగా గమనిస్తూ, అవసరమైన చోట వెంటనే స్పందించడం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రత్యేకతగా మారింది. దీనికి జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామంలో జరిగిన ఓ ఘటన తాజా ఉదాహరణగా నిలిచింది. మడిపల్లి గ్రామానికి చెందిన రైతు భాషవేన రాజయ్య తన వ్యవసాయానికి ఆధా రంగా పెట్టుకున్న ఎద్దు దురదృష్టవశాత్తు కరెంట్ షాక్



తగిలి అక్కడికక్కడే మరణించింది. ఈ ఆకస్మిక ప్రమాదంతో రైతు రాజయ్య తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఇదే సమయంలో ఆ మార్గంగుండా ప్రయాణిస్తున్న హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, రైతు విలపిస్తున్న విషయాన్ని గమనించారు. వెంటనే కారు ఆపించి సంఘటన స్థలానికి వెళ్లి రాజయ్యను పరామర్శించారు. రైతు పరిస్థితిని అర్థం చేసుకున్న ఆయన, మాటలతో ఓదార్చడమే కాకుండా, వెంటనే చర్యలకు దిగారు.ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి స్వయంగా వెళ్లి కొత్త ఎద్దును కొనుగోలు చేసి, మడిపల్లి గ్రామానికి తీసుకువచ్చి రైతు రాజయ్యకు అందజేశారు. ఇది చూసిన గ్రామస్తులు ఆయన ఔదార్యాన్ని హృదయపూర్వకంగా అభినందించారు. అంతటితో ఆగకుండా విద్యుత్ శాఖ అధికారులను సంప్రదించి, ప్రమాదవశాత్తు మరణించిన జంతువులకు ప్రభుత్వం నుండి లభించే సహాయాన్ని రైతుకు తక్షణమే అందించాలని కోరారు. దీనిపై స్పందించిన విద్యుత్ డిఈ వెంటనే సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ రైతులంటే నాకు ప్రత్యేకమైన అభిమానం ఉందని, వ్యవసాయంలో ఎద్దు ఎంత ముఖ్యమైనదో నాకు తెలుసని, ఈ రైతు కుటుంబానికి నా వంతు సహాయం చేశానని పేర్కొన్నారు. ఎమ్మెల్యే చేసిన ఈ సేవాతత్పర చర్యను నియోజకవర్గ ప్రజలు ఎంతో ప్రశంసించారు. రాజయ్య కుటుంబం కౌశిక్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



## ఘనంగా గీతా జయంతి వేడుకలు

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో గీతా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.గీతా జయంతి సందర్భంగా పాఠశాల లోని చిన్నారులందరూ 12వ అధ్యాయం, భక్తి యోగం అష్టాదశ శ్లోకీ గీత పఠనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బల్మూరి కరుణాకర్ రావు, నర్సింగరావు, శ్రీనివాస్ రావు, సిఏ మహేష్, శ్రీకృష్ణ భగవానుడి గొప్పతనాన్ని తెలియజేస్తూ ఇంటింటికి భగవద్గీతలో భాగంగా డాక్టర్ నాళ్ల సత్య విద్యసాగర్ భగవద్గీత పుస్తకాలను విద్యార్థులకు, ఆచార్యులకు ఇతర ఉద్యోగులకు కూడా అందించారు. ఇలాంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందున ఇంజనీర్ కోల అన్నారెడ్డి, డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, ఎలగందుల సత్యనారాయణ,మేచినేని దేవేందర్ రావు, గట్టు శ్రీనివాస్, రాపర్తి శ్రీనివాస్, గోలి పూర్ణచందర్, కొత్తూరి ముకుందం, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, పులాల శ్యామ్, గట్టు రాంప్రసాద్, నడిపెల్లి దీన్ దయాల్ రావు, అప్పిడి వకులా దేవి, తదితరులు అభినందనలు తెలియ చేసారని పాఠశాల ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి తెలిపారు.

## అయ్యప్ప దేవాలయంలో నిత్య అన్నదానం ప్రారంభం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో సోమవారం నుండి జనవరి 10 వరకు భక్తులకు నిత్య అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు అయ్యప్ప స్వామి దేవాలయ చైర్మన్ కొత్త అశోక్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప దేవాలయ నిర్వహణ కమిటి నాయకులు దాతలతో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని శాస్త్రయుక్తంగా ప్రారంభించినట్లు తెలిపారు.దాతలు అయ్యప్ప స్వాములకు బిక్ష పెట్టేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహకరిస్తే విజయవంతంగా కార్యక్రమాన్ని ప్రతి ఏడు కొనసాగించడం జరుగుతుందని అన్నారు.ఈ నిత్య అన్నదాన కార్యక్రమాన్ని అయ్యప్ప స్వాములు, భక్తులు సద్వినియోగం చేసుకోవాలని, దాతలు తోచిన సహాయం వస్తువు రూపేణ గాని సహాయం చేసి నిత్య అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## మంథని ఏడిఈగా వంగల వెంకట్

**సూర్య, సెంటినరీ కాలనీ**



మంథని డివిజన్ విద్యుత్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ (ఏడిఈ)గా వంగల వెంకట్ నియమితులయ్యారు. ఈయన నిజామాబాద్ జిల్లాలో పని చేసి ఏఈ నుంచి పదోన్నతి పొంది ఇక్కడికి బదిలీ అయ్యారు. ఈయన స్వగ్రామం పెద్దపల్లి. కాగా పలువురు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలి

**- డాక్టర్ చందు**

**సూర్య, హుజురాబాద్**





ఎయిడ్స్ మహమ్మారిని సమాజం నుండి దూరం కొట్టాలంటే ప్రజలకు ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన ఉండాలని హుజురాబాద్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ చందు అన్నారు. సోమవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవంను పురస్కరించుకొని చెల్పూర్ పి.హెచ్.సి ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఎయిడ్స్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చందు, ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ నల్ల నారాయణ రెడ్డిలు మాట్లాడుతూ...ప్రజలకు ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన ఉండాలని, అప్పుడే వ్యాధి సోకకుండా ఉంటుందని అన్నారు. ఎయిడ్స్ వ్యాధి సోకిన వారికి ప్రభుత్వ ఆసుపత్రిలో ఐసిటిసి సెంటర్లలో ఉచిత పరీక్షలతో పాటు మందులు కూడా ఇవ్వడం జరుగుతుం దని అన్నారు. ఎయిడ్స్ వ్యాధి సోకినప్పుడు తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేయించుకుని నిర్ధారించుకోవాలని, వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చెల్పూర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తులసీదాస్, హుజురాబాద్ బస్తీ దవాఖాన డాక్టర్ జరీనా, హెచ్ఈఓ విజేం దర్ రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ సత్యం, శారద తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునికి సన్మానం

**సూర్య కరీంనగర్**

నగరంలోని పలువురు కుల సంఘ నాయకులు కరీంనగర్ పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకులు ఎలగందుల మునీందర్ వారి నివాసంలో వైశ్యస్ నాయకులతో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసి కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్‌ని సన్మానించడం జరిగింది.అనంతరం అశోక్ నగర్ లోని ఎమ్మార్పీఎస్ నాయకులు ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగంపల్లి బాబు ఆధ్వర్యంలో సీనియర్ నాయకులను కలవడం జరిగింది.అలాగే 9 బీసీ కుల సంఘ నాయకులు నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు వెంకటస్వామి మరియు కురుమ సంఘం మాజీ కార్పొరేటర్ బీర్ల బీరయ్య మీసా రమాదేవి ,గాండ్ల సంఘం పూసవేర్ల సంఘం మేరా సంఘం జంగసంఘం, నాయకులు సంఘ భవనంలో ఘనంగా సన్మానించడం జరిగింది. స్థానిక మంచిర్యాల చౌరస్తా ద గోల్డెన్ ఏరీనా కలిసి వైద్యులు అంజన్ కుమార్ ప్రారంభించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ కార్పొరేటర్ పడిశెట్టి భూమయ్య కంకణాల అనిల్ వీర దేవేందర్ ఇమ్రాన్ కొండ హరీష్ సిరిపురం మనోజ్ ఇమ్రాన్ గని ఆసిఫ్ పాల్గొన్నారు.



## పకడ్బందీగా నామినేషన్ల ప్రక్రియ

**- రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు వెంకటేశ్వర్లు**

**సూర్య-మానకొండూర్**



మండలంలోని రెండు నామినేషన్ క్లస్టర్లను రాష్ట్ర ఎన్నికల పరిశీలకుడు వి.వెంకటేశ్వర్లు సోమవారం పరిశీలించారు. మానకొండూర్, గట్టుదుద్దెనపల్లి గ్రామల్లోని స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ సెంటర్లను పరిశీలించి, నామినేషన్‌ల ప్రక్రియ పై వివరాలను అడిగి తెలుసుకున్నారు.అభ్యర్థుల నామినేషన్ ప్రక్రియ సజావుగా సాగాలని,పోటీచేసే అభ్యర్థులకు సరైన సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు.సర్పంచ్ నామినేషన్ వేసే వ్యక్తితో ఇద్దరు బలపరిచే వ్యక్తులు,వార్డ్ సభ్యుడితి ఒక్కరిని మాత్రమే లోపనికి అనుమతించాలని ఎన్నికల నియమావళి తప్పకుండా పాటించాలని రిటర్నింగ్ అధికారులకు సూచించారు. ఆయన వెంట ఎంపీడీఓ వి.వరలక్ష్మి,సీఐ సంజీవ్,అధికారులు ఉన్నారు.

## అందుబాటులో హై టెన్షన్ విద్యుత్ లైన్

**సూర్య కరీంనగర్ టౌన్**



220KV దుర్షేద్ విద్యుత్ సబ్ స్టేషన్ నుండి వావిలాలపల్లి 132KV కరీంనగర్ విద్యుత్ సబ్ స్టేషన్ వచ్చే హైటెన్షన్ తీగలు ACSR కండక్టర్ బాధలుగా HTLS కండక్టర్ తీగలు భర్తీ చేయడం జరుగుతుంది. దీనివలన కింద నుంచి మీద తీగల దూరం ఉన్న ప్రాంతంలో గ్రౌండ్ క్లియరెన్స్ పెరుగుతుంది. ప్రమాదాలు తగ్గుతాయి.HTLS కండక్టర్ వైరు ద్వారా లైన్ సామర్థ్యం కూడా రెండున్నర రెట్లు ACSR కండక్టర్ తీగల కన్నా సామర్థ్యం పెరుగుతుంది. దీంతోటి వేసవిలో నిరంతర నాణ్యమైన విద్యుత్తు సరఫరా కొనసాగడానికి ఈ HTLS తీగలు చాలా ఉపయోగపడతాయని, ఇంకా ఏ ప్రాంతంలోనైనా తీగలు ప్రమాదకరంగా ఉన్నచో మా దృష్టికి తీసుకొస్తే శాఖ పరమైన తగు చర్యలు తీసుకుంటాము అని కరీంనగర్ సూపర్ ఇంటెండింగ్ ఇంజనీర్ మేక రమేష్ బాబు తెలిపారు.

## కరీంనగర్ టీఆర్పీలో భారీగా చేరికలు

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ టీఆర్పీ కార్యాలయంలో జిల్లా యూత్ అధ్యక్షుడు గూడెల్లి రాకేష్ ఆధ్వర్యంలో వివిధ పార్టీల యువ నాయకులు భారీగా తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరారు. రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా, జిల్లా అధ్యక్షులు గంగిపెల్లి అరుణ నూతన సభ్యులకు కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా అఖిల్ పాషా మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు రాజకీయ సాధికారతను అందించడానికి టీఆర్పీ అవిర్భవించిందని చెప్పారు. అగ్రవర్ణాల పెత్తనాన్ని అణిచివేసి బీసీ రాజ్యాధికారాన్ని సాధించాలంటే టీఆర్పీనే ప్రత్యామ్నాయం అని పిలుపునిచ్చారు. యువత పెద్ద ఎత్తున రాజకీయాల్లోకి రావాలని సూచించారు. చేరిన వారిలో గోగుల మహేష్, కూన మహేందర్, ఇరగదిండ్ల వెంకన్న, కుంచెం రాజేష్, కొనతం ఉప్పలయ్యతో పాటు పలువురు నాయకులు ఉన్నారు. కార్యక్రమంలో అరుణ, చాంద్ పాషా, ఆర్షత్, ఎగుర్ల రమేష్, రాకేష్, వాజిత్ పాల్గొన్నారు.

## కాలువల పూడిక పనులను చేపట్టి చెట్లను మట్టిని తొలగించాలి

**- కాంగ్రెస్ నాయకులు వంగ రామకృష్ణ**

**సూర్య, ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంగ రామకృష్ణ హుజూరాబాద్ నీటి పారుదల శాఖ అధికారి ఈ ఈ వెంకట్రామిరెడ్డిని కలిసి డిబిఎం 16 కెనాల్ పరిధిలోని జమ్మికుంట, ఇల్లందకుంట మండలాల చిన్న కాలువలలో పూడిక వలన చెట్లు పెరిగి యసంగి పంటకు చివరి ఆయకట్టు వరకు నీరు అందకపోవడంతో రైతులు నష్టపోతున్నారని త్వరిత గతిన కాలువల పూడిక పనులు చేపట్టి చెట్లు, మట్టి తొలగించి రైతాంగానికి సహకరించాలని వినతి పత్రాన్ని అందించారు. ఈ విషయంపై దృష్టి సారించి యుద్ధ ప్రాతిపదికన పూడిక పనులను చేపట్టి కాలువ నీళ్లు రైతాంగానికి అందేలా చేయాలను కోరుతున్నారు.

# ముగిసిన జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన

**సూర్య కరీంనగర్**




కరీంనగర్ జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా ఆల్ఫోర్స్ ఈ-టెక్నో స్కూల్, కొత్తపల్లిలో నిర్వహించగా, ముగింపు కార్యక్రమానికి హాజరైన జిల్లా విద్యాధికారి శ్రీరాం మొండయ్య విద్యార్థుల్లో శాస్త్ర చింతన, ఆవిష్కరణాత్మక దృష్టి పెంపొందాలని సూచించారు. సైన్స్ మానవ సంక్షేమానికి ఉపయోగపడాలనీ, వ్యవసాయం సహా అన్ని రంగాల్లో టెక్నాలజీతో వినూత్న మార్పులు రావాల్సిన అవసరం ఉందని తెలిపారు. విద్యార్థులు కేవలం ఐఐటీ లక్ష్యాలకే పరిమితం కాకుండా, దేశంలో ఉన్న ప్రముఖ పరిశోధనా సంస్థల్లో చేరి శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆల్ఫోర్స్ సంస్థల చైర్మన్ వి. నరేందర్ రెడ్డి సూచించారు. జిల్లా సైన్స్ అధికారి చాడ జయపాల్ రెడ్డి మాట్లాడుతూ మొత్తం 807 ఎగ్జిబిట్స్, 126 ఇన్స్పైర్-మనక్ ప్రాజెక్టులు ప్రదర్శించగా, మూడు రోజుల్లో దాదాపు 9600 మంది విద్యార్థులు సందర్శించారని తెలిపారు. ఈ ప్రదర్శనలో 13 ఇన్స్పైర్ ప్రాజెక్టులు రాష్ట్రస్థాయికి ఎంపిక అవ్వగా, ప్రతి థీమ్‌లో ప్రథమ స్థానాలు పొందిన ప్రాజెక్టులను కూడా రాష్ట్రస్థాయికి పంపనున్నారు. ఉపాధ్యాయుల విభాగంలో స్రవంతి (చర్లబుత్కూరు) మొదటి స్థానం, ప్లాస్టిక్ కాలుష్యంపై సెమినార్‌లో అనుశ్రీ (ముల్కనూర్) ప్రథమ స్థానం సాధించారు. కార్యక్రమంలో వివిధ మండలాల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు, గైడ్ టీచర్లు పాల్గొన్నారు.





**NOTICE**

Before the Sole Arbitrator appointed under section 84 of the Multistate credit Co-op Society Act 2002 **A.R.RATHI.**

Disputant: Godavari Urban Multistate Credit Co-Op Society Ltd, Nanded M.S.C.S/C.R/818/2013.

**VERSUS**

**Opponents:Opponents:Bairagoni Ravinder s/o Bakkaiah and Others**

| Sr.No. | Case No | Name of Opponent | Name and Address of opponent to whom summons has been served | Date | Amount of Claim |
|---|---|---|---|---|---|
| 1. | ARBI/SUL286/2024 | **Bairagoni Ravinder s/o Bakkaiah** R/o H.no:2-196 Poosala Road, Sulthanabad, Dist: Peddapalli. | **1.Pidugu Pochalu s/o:Rayamallu** R/o H.no: 2-192, Poosala Road, Sulthanabad, Dist: Peddapalli<br>**2.Adicherla Sridhar s/o:Govardhan** R/o: H.no: 3-29/A/1 Swapna colony, Sulthanabad, Dist:Peddapalli | **13/12/2025** | **Rs.54,39,264/-** |

It is to inform you that Central Government of India under their Notification has empowered State of Maharashtra by Commissioner for Co-operation. I have been appointed as Sole Arbitrator for Godavari Urban Multistate Credit Co-operative Society Ltd., Nanded State of Maharashtra under the powers conferred by notification on dated 24/02/2003. You are directed to appear on 13/12/2025 at 12:00 o'clock in the afternoon and file defence in person or through Advocate before Arbitral Officer Godavari Urban Multistate Credit Co-operative Society Ltd, Nanded, 'Sahakarsurya', 2nd Floor, Opp.MSEB Stores, Purna Road, Taroda Naka, Nanded-431605.

By virtue of this paper proclamation it is to inform you (opponent) that, on or before above mention date of proceeding the opponent should change their respective address as required. If you do not appear and fail to file your defence on or before on the above date, the claim will be heard and decided ex-parte in your absence.

Seal of Arbitral Tribunal

**A.R.RATHI.**
**ARBITRATOR**


## అద్వితీ ఇంటర్నేషనల్ స్కూల్‌కి గర్వకారణం

**- ఇద్దరు విద్యార్థులకు రాష్ట్ర సాఫ్ట్‌బాల్ మీట్ అర్హత**

**సూర్య కరీంనగర్**



అద్వితీ ఇంటర్నేషనల్ స్కూల్‌కి చెందిన 9వ తరగతి విద్యార్థులు సఫా ఫాతిమా, జగదీశ్వర్ జోనల్ సాఫ్ట్‌బాల్ పోటీల్లో ప్రతిభ చూపుతూ అండర్-17 రాష్ట్ర సాఫ్ట్‌బాల్ మీట్‌కు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ కొమరయ్య సౌగాని, డైరెక్టర్ అనుదీప్ సౌగాని విద్యార్థులను అభినందించి, వారి కృషిని ప్రశంసించారు. ప్రిన్సిపాల్ మాధురి శ్వేత, వైస్ ప్రిన్సిపాల్ దివ్య శుభాకాంక్షలు తెలిపి, కోచ్ మహిపాల్ శిక్షణను మెచ్చుకున్నారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో విజయాలు సాధించాలని పాఠశాల తరఫున విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## అంగరంగ వైభవంగ గీతా జయంతి వేడుకలు

**సూర్య కరీంనగర్**




నగరంలోని పారమిత విద్యాసంస్థలలో గీతాజయంతి పురస్కరించుకొని గీతాజయంతి వేడుకలు నయనానందకరంగా, వీనుల విందుగా నిర్వహించారు. ఇట్టి వేడుకలను పారమిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.ఇందులో భాగంగ భగవద్గీతలోని శ్లోకాలను విద్యార్థులు ఆలపించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అదేవిధంగా భూలోకంలోకి భగవద్గీత ఆగమనం గురించి, మానవ సమాజంపై భగవద్గీత యొక్క ప్రభావం గురించి విద్యార్థులు చక్కగా వివరించారు. ఈ సంధర్భంగా విధ్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా పాఠశాల ఛైర్మన్ డా.ఇనుగంటి ప్రసాదరావు కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులను అభినందించారు.పోషకులకు శ్రేయోభిలాషులకు గీతాజయంతి శుభాకాంక్షలు తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన,రాకేష్,రశ్మిత,అనుకర్ రావు, ప్రాచీ,వినోద రావు,వి.యు.యం ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్,బాలాజి,కవిత,గోపి క్రిష్ణ,శ్రీకర్,శర్మిష్ఠ సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, విధ్యార్థిని విధ్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ కౌన్సిలర్‌గా సుజాత ఎంపిక

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఐసిటిసి సెంటర్‌లో కౌన్సిలర్‌గా పని చేస్తున్న సుజాత ఉత్తమ కౌన్సిలర్‌గా ఎంపిక చేసింది. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవంను పురస్కరించుకొని సోమవారం జిల్లా కేంద్రంలో ఆమెకు జిల్లా వైద్య శాఖ అధికారి, డాక్టర్ వెంకట రమణ ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిప్యూటి డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ సుధ, డిఐఓ డాక్టర్ సాజిద, డాక్టర్ రాజ్ గోపాల్ పాల్గొన్నారు.

## నూతన బ్యాంక్ అకౌంట్ తప్పనిసరి...

**- ఎంపిడివో శ్రీధర్**

**సూర్య, వీణవంక**



త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో భాగంగా పోటీ చేసే సర్పంచులకు, పోటీ చేసే అభ్యర్థులు ఎవరైనా సరే, ఏ బ్యాంకులోనైనా ఒక నూతన అకౌంటును తెరవాలని వీణవంక ఎంపీడీవో మెరుగు శ్రీధర్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఒకవేళ అభ్యర్థులకు పాత అకౌంట్ (సేవింగ్స్ అకౌంట్) ఉంటే, దానిని కరెంట్ అకౌంట్ గా మార్చుకోవాలని, ఈ అకౌంట్‌ను ఎన్నికల ఖర్చుల లెక్కలను పారదర్శకంగా చూపడానికి ఉపయోగించాలని, పోటీ చేసే అభ్యర్థులు ఎవరూ ఈ నిబంధనల గురించి అధైర్యపడవలసిన అవసరం లేదని ఆయన తెలిపారు.

## తిమ్మాపూర్ అభివృద్ధికి బిజెపికే అవకాశం ఇవ్వండి

**- జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**

**సూర్య తిమ్మాపూర్**



తిమ్మాపూర్ గ్రామ అభివృద్ధి కోసం బిజెపికి అవకాశం ఇవ్వాలని, సర్పంచ్ అభ్యర్థి తక్కిటి దేవేందర్ రెడ్డిని గెలిపించాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కోరారు. తిమ్మాపూర్‌లో జరిగిన భారీ చేరికల కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు గ్రామ అభివృద్ధిపై దృష్టి పెట్టలేదని విమర్శించారు. గ్రామాల్లో జరుగుతున్న పనులన్నీ కేంద్ర నిధులతోనే సాధ్యమవుతున్నాయని తెలిపారు. తిమ్మాపూర్ మార్పు బిజెపితోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, స్థానిక నాయకులు, కొత్తగా పార్టీలో చేరిన అనేక మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడిగా మదాసు సంజీవ్ నియామకం

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడిగా మదాసు సంజీవ్ నియమితులయ్యారు. స్థానిక మనకమ్మతోటలో నిర్వహించిన సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు అధ్యక్షత వహించగా, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎన్నం ప్రకాష్ ఈ విషయాన్ని ప్రకటించారు. జాజుల శ్రీనివాస్ గౌడ్, శ్యామ్ కురుమ ఆదేశాల మేరకు నియామకం జరిగిందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మండల-గ్రామ స్థాయి కమిటీలను ఏర్పాటు చేసి బీసీ యువతను ప్రోత్సహించాలని సూచించారు. ఈ నియామకానికి గికురు రవీందర్, వరాల జ్యోతి, మాచర్ల అంజయ్య గౌడ్‌తో పాటు పలువురు నాయకులు అభినందనలు తెలిపారు.

## రేపు విద్యుత్ వినియోగదారుల సదస్సు

**సూర్య జమ్మికుంట**

జమ్మికుంట సబ్ డివిజన్ పరిధిలోని ఇల్లంతకుంట సెక్షన్ ఆఫీసులో 3.12.25 బుధవారం రోజున విద్యుత్ వినియోగదారుల సదస్సును నిర్వహిస్తున్నట్లు సీజీఆర్ఎఫ్-1 వినియోగదారుల ఫోరం చైర్మన్ వేణుగోపాల చారి తెలిపారు ఈ సదస్సులో విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్లను మార్చుట, ఓల్టేజ్ హెచ్చుతగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల, లోపాలు ఉన్న మీటర్లను మార్చుట, నూతన సర్వీసులు మంజూరు, అదనపులోడు క్రమబద్ధీకరణ, సర్వీసుల పేరు మార్పు, వాడడానికన్నా హెచ్చు మొత్తంలో బిల్లులు,కేటగిరి మార్పు సర్వీస్ రద్దు,తదితర సమస్యలపై వినియోగదారుల నుండి వ్రాతపూర్వకంగా ఫిర్యాదు స్వీకరించనున్నట్లు తెలిపారు ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం1 వరకు జరిగే సదస్సును సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.


### పత్రం కోల్పోయినట్లు ప్రకటన

నేను దొంతుల లలిత (భర్త: శ్రీనివాస్), ముస్తాబాద్ గ్రామం,8-89/5B నివాసిని. నా వద్ద ఉన్న క్రిందిఆస్తి పత్రం అనుకోకుండా కోల్పోయినది.
కోల్పోయిన పత్ర వివరాలు: డాక్యుమెంట్ నంబర్: 588/2003,CD వాల్యూం: 105,SRO: సిరిసిల్ల,పత్ర రకం: Sale Deed,కొనుగోలు వారు: అన్నం వెంకట నర్సింహారెడ్డి,అమ్మిన వారు: రుద్రోజి నర్సింహాచారి, నమోదు తేదీ: 11-03-2003పై పత్రం కోసం ఎంతో వెతికినా దొరకలేదు.ఎవరైనా ఈ పత్రాన్ని కనుగొన్న పక్షంలో,దయచేసి క్రింద ఇచ్చిన మొబైల్ నంబర్‌కు తెలియజేయగలరు.
సంప్రదించవలసిన నంబర్:

**98661 16658**

**న్యాయవాది**

**మల్లారపు సంతోష్ రెడ్డి**

**చిరునామా: ముస్తాబాద్**

**తేదీ:01/12/2025**

### గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైములతో సూర్య దినపత్రికకు ఏ విధమయిన సంబంధం లేదు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.


## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొంటున్న శ్రీనిధి

**- చిన్నముల్కనూర్ మోడల్ స్కూల్ విద్యార్థిని శ్రీనిధి**

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండలంలోని చిన్నముల్కనూరు మోడల్ స్కూల్లో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న శ్రీనిధి రాష్ట్రస్థాయిలో ఈనెల 2 నుండి 4వ తేదీ వరకు నల్లగొండలో జరిగే కబడ్డీ పోటీల లో పాల్గొంటుందని, ముల్కనూర్ పాఠశాల ప్రిన్సిపాల్ హర్షిత్ కౌర్ సోమవారం తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మోడల్ స్కూల్ విద్యార్థులు చదువు సంధ్యలతో పాటు, ఆటలలో మంచి ప్రతిభను కనబరుస్తున్నారని చెప్పారు ,పాఠశాలకు మంచిపేరు తేవడంతో పాటు కన్న తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తెచ్చి పెడుతున్నారని చెప్పారు, ఈ నేపథ్యంలో పీఈటి రమ్య యాదవ్ అలాగే ప్రిన్సిపాల్ విద్యార్థిని అభినందించారు.

# రెండో విడత నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం..

**సూర్య తిమ్మాపూర్**

రెండో విడత పంచాయతీ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ ఆదివారం నుండి ప్రారంభమైంది. డిసెంబర్ రెండవ తేదీ వరకు నామినేషన్లను స్వీకరించనున్నారు. మూడవ తేదీన నామినేషన్ల పరిశీలన, ఐదవ తేదీన నామినేషన్ లో ఉపసంహారణ అదే రోజు అభ్యర్థుల తుది జాబితా ప్రకటించనున్నారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని 2 గ్రామాలు మహాత్మనగర్ గ్రామపంచాయతీకి సంబంధించి సర్పంచ్,10 వార్డ్ లు, తిమ్మాపూర్ గ్రామానికి సంబంధించి సర్పంచ్, 12 వార్డ్‌లలో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్లను తిమ్మాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి తిరుపతి నామినేషన్ పత్రాలను పరిశీలించి స్వీకరి స్తున్నారు.ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు మండలాల్లో క్లస్టర్ కేంద్రాల్లో నామినేష న్‌లు స్వీకరించనున్నారు. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు.నామినేషన్ వేసే కార్యాలయం వద్ద 144 సెక్షన్ అమలులో ఉన్నట్లు పోలీస్ లు తెలిపారు.నామినేషన్ వేసే వ్యక్తి తో పాటు ఇద్దరిని మాత్రమే అనుమతిస్తున్నట్లు అధికారులు తెలిపారు. తిమ్మాపూర్ గన్నేరువరం శంకరపట్నం చిగురుమామిడి మండలల లోని 113 పంచాయితీలు, 1046 వార్డ్ మెంబర్ల కోసం ఈ ఎన్నికలు జరగనున్నాయి. డిసెంబర్ 14వ తేదీన రెండవ విడత ఎన్నికలకు పోలింగ్ జరగనుంది.





# పెద్దపల్లి పట్టణంలో కలెక్టర్ విస్తృత పర్యటన

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపల్లి పట్టణంలో సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష విస్తృతంగా పర్యటించారు. పలు కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా గ్రంథాలయం, పురపాలక భవనం, రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయాన్ని కలెక్టర్ సందర్శించారు. మున్సిపల్ ఆఫీసులో పట్టణ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి ఆరా తీశారు. ప్రభుత్వ విద్య సంస్థల్లో పిల్లలను 4 హౌసెస్ గా విభజించామని, రెడ్ హౌస్ కు అబ్దుల్ కలాం పేరు, గ్రీన్ హౌస్ కు శకుంతల దేవి, బ్లూ హౌస్ కు సి.వి.రామన్, యేల్లో హౌస్‌కు రవీంద్రనాథ్ ఠాగూర్ పేరు పెట్టడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. పిల్లలు వ్యక్తిత్వ వికాసం పెంచేందుకు, నాయకత్వ లక్షణాలు ఇంప్రూవ్ చేసేందుకు ఈ హౌస్ ల మధ్య వ్యాసరచన పోటీలు, క్విజ్ కాంపిటీషన్, క్రీడా పోటీలు నిర్వహిం చడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. పెద్దపల్లి జెడ్పిహెచ్ఎస్ బాలురు పాఠ శాలలో ముందుగా నాలుగు హౌస్‌లను ఏర్పాటు చేసిన పాఠశాల హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులను కలెక్టర్ అభినందించారు. జిల్లా గ్రంథాలయాన్ని సందర్శించిన కలెక్టర్ అక్కడ పాఠకులకు అవసరమైన వసతుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రంథాలయంలో పాఠకులు సమయాన్ని సద్వినియోగం చేసు కుంటూ పోటీ పరీక్షలకు బాగా సన్నద్ధం కావాలని కలెక్టర్ పేర్కొన్నారు. టి.యూ.ఎఫ్. ఐ.డి.సి క్రింద మంజూరై పెండింగ్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.మార్చి 31 నాటికి పెద్దపల్లి పట్టణంలో ఆస్తి పన్ను, ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్, నీటి పన్ను, ఇతర పన్నుల సేకరణ నిర్దేశిత లక్ష్యం ప్రకారం వంద శాతం వసూలు చేయాలని అన్నారు. తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించాలని, బహిరంగ ప్రదేశాలు చెత్త వేస్తే భారీ జరిమానాలు విధించాలని అన్నారు. అనంతరం ఆర్డిఓ కార్యాలయం వద్ద నూతన వాటర్ ట్యాంక్ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించి, పాత ట్యాంకర్ కూల్చివేత, నూతన ట్యాంకర్ నిర్మాణ పనులు వేగవంతంగా జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఆర్డిఓ గంగయ్య, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, ఎం ఈ.ఓ. సురేందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# కొండగట్టు అగ్ని ప్రమాద బాధితులకు అండగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**- అగ్ని ప్రమాద బాధితులకు రూ.5 లక్షల పరిహారం మంజూరు చేయాలని ముఖ్యమంత్రి కె వినతిపత్రం సమర్పించిన ఎమ్మెల్యే**

**- పరిహారం మంజూరుకు సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**సూర్య మల్యాల**

ఉత్తర తెలంగాణలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టులో జరిగిన అగ్ని ప్రమాద బాధితులకు అండగా ఉంది ఆదుకుంటామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భరోసా కల్పించారు. సోమవారం తెలంగాణ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అట్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సెక్రటేరియట్లో కలిసి కొండగట్టు అగ్ని ప్రమాద ఘటనను ముఖ్యమంత్రికి వివరించారు. అర్ధరాత్రి మంటలు అంటుకొని దుకాణాలు కాలిపోయాయని, దుకాణాలను నమ్ముకొని జీవిస్తున్న వారు సర్వం కోల్పోయి రోడ్డున పడ్డారని ఎమ్మెల్యే ముఖ్యమంత్రికి వివరించారు. ప్రభుత్వం తరఫున అగ్ని ప్రమాద బాధితులకు రూ. 5 లక్షల పరిహారం మంజూరు చేయాలని ముఖ్యమంత్రికి వినతి పత్రం సమర్పించారు. పరిహారం అందజేయడానికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అగ్ని ప్రమాద నివేదికను తయారుచేసి పంపించాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. పరిహారం మంజూర చేయాలని కోరగానే సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.



# ఎన్నికల నియమావళి ఉల్లంఘించిన ఆర్ఓలు

**సూర్య - మానకొండూర్ :**

స్థానిక సంస్థల మొదటి విడత ఎన్నికల్లో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కోనారావు పేట మండలం శివంగాలపల్లి గ్రామంలో మొదటి దఫా పంచాయితీ ఎన్నికల్లో నామినేషన్ కేంద్రంలో అభ్యర్థి ఫోటో తీసుకునేందుకు రిటర్నింగ్ అధికారి అనుమతి ఇవ్వడంతో జిల్లా స్థాయి అధికారులు అక్కడి రిటర్నింగ్ అధికారిని సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే.ఆ సంఘటన మరువక ముందే మానకొండూర్ మండలం ముంజంపల్లి,చెంజర్ల ఎన్నికల రిటర్నింగ్ అధికారులు ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించినట్లు సోషల్ మీడియాలో ఓ ఫోటో వైరల్ అవుతోంది. మానకొండూర్ మండలం ముంజంపల్లి గ్రామంలో ఆదివారం ఎన్నికల నామినేషన్ కేంద్రంలోకి ఓ అభ్యర్థి ఐదుగురు మద్దతుదారులతో కలిసి వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు.నామినేషన్ వేస్తున్న సమయంలో ఫోటో తీసి సోషల్ మీడియాలో పెట్టడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ముంజంపల్లి రిటర్నింగ్ అధికారి ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించారని పలువురు ఆరోపిస్తున్నారు. అభ్యర్థితో పాటు ఇద్దరికి మాత్రమే నామినేషన్ కేంద్రంలోకి అనుమతి ఉంటుందని ఎన్నికల నిబంధనలు చెబుతుండగా,సదరు అభ్యర్థి ఏకంగా ఐదుగురితో నామినేషన్ కేంద్రంలోకి ప్రవేశించి ఫోటో తీసుకుని సోషల్ మీడియాలో పెట్టడం పలు విమర్శలకు తావిస్తోంది.ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన రిటర్నింగ్ అధికారిపై జిల్లా అధికారులు ఎం చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.





# రామక్రిష్ణకాలనీ సర్పంచ్‌గా నామినేషన్ దాఖలు

**సూర్య తిమ్మాపూర్**

రామక్రిష్ణకాలనీ సర్పంచ్ గా బీజేపీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారి సతీమణి సుగుర్తి రేఖ నుస్తులాపూర్ ఎన్నికల కార్యాలయం లో సోమవారం నామినేషన్ దాఖలు చేసారు. తన మద్దతు దారులతో, కొంతమంది గ్రామస్తులతో కలిసి ఆర్భాటం లేకుండా నామినేషన్ దాఖలు చేసారు. గత పన్నెండేళ్లుగా తన భర్త జగదీశ్వరా చారి గ్రామ ప్రజల సంక్షేమం కోసం తన వంతుగా సహాయకార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నాడని సర్పంచ్ అభ్యర్థి రేఖ పేర్కొన్నది.కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆధ్వర్యంలో మంజూరు చేస్తున్న నిధులతో గ్రామంలో ఎన్నో ప్రయోజనకరమైన అభివృద్ధి పనులను చేయడం జరిగిందని అందుకే ప్రజలు అభివృద్ధి కి సహకరించేవారికే పట్టం కడతారని అన్నారు.

# నుస్తులాపూర్ సర్పంచ్ పదవికి తుమ్మనపల్లి సంధ్య నామినేషన్

**సూర్య తిమ్మాపూర్**

తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా తుమ్మనపల్లి సంధ్య ( శ్రీనివాసరావు సతీమణి) సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. గ్రామ పెద్దలు, మహిళా సంఘాలు, అనుచరులు, అభ్యర్థిని పెద్దఎత్తున కలిసి ప్రోత్సహించారు. గ్రామ అభివృద్ధి, శుద్ధి నీటి సరఫరా, రహదారుల మెరుగుదల, సంక్షేమ పథకాల సమర్థ అమలు వంటి అంశాలను ప్రాధాన్యతగా తీసుకుని సేవ చేస్తానని ఆమె తెలిపారు.



# ఎస్ఈసీ నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలి

**- పోలింగ్ కేంద్రాలను పరిశీలించాలి - మౌలిక సదుపాయాలు తనిఖీ చేయాలి**

**- ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ - గ్రామ పంచాయతీ ఎన్నికల ఆర్ఓలకు శిక్షణ**

**సూర్య, రాజన్న సిరిసిల్ల**

రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ ఈ సీ) నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ఆదేశించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని రిటర్నింగ్ అధికారులు(ఆర్ ఓ) లకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ఎన్నికల నిర్వహణ, ఓట్ల లెక్కింపు వివిధ అంశాలపై సోమవారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు రవి కుమార్ తో కలిసి శిక్షణ ఇచ్చారు. పీపీటీ ప్రదర్శన ఇచ్చి ప్రతి అంశంపై వివరించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ఎస్ ఈ




సీ ఆదేశాల ప్రకారం విధులు నిర్వర్తించాలని సూచించారు. ప్రతి ఆర్ ఓ తమ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలను పరిశీలించాలని, విద్యుత్ సరఫరా, నీటి వసతి తదితర సదుపాయాలు తనిఖీ చేయాలని, సంబంధిత ఎంపీడీఓలు, అధికారులతో ఆ సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు.బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, ఇంక ఇతర సామగ్రి సరిచూసుకోనేలా పీఓ లు, ఇతర పోలింగ్ సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన వాహనాల్లోనే ఎన్నికల సామగ్రి తరలించాలని స్పష్టం చేశారు. ఓట్ల లెక్కింపు, పోస్టల్ బ్యాలెట్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఆర్ ఓలకు లేవనెత్తిన సందేహాలను నివృత్తి చేశారు. శిక్షణలో డీఆర్డీఓ శేషాద్రి, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీపీఓ షరీఫుద్దిన్, నోడల్ అధికారి భారతి, ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ టెండర్‌ను రద్దు చేయాలి

**- ప్రజా సంఘాల వినతి**

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి శివారులో ఏర్పాటు చేయతలపెట్టిన సాలిడ్ వేస్ట్-వేస్ట్ టు ఎనర్జీ ప్రాసెసింగ్ యూనిట్ (డంపింగ్ యార్డ్) టెండర్ ను వెంటనే రద్దు చేయాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం వారు హుజురాబాద్ తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ సాయి కృష్ణ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యానికి నష్టం కలిగించే డంపింగ్ యార్డ్ తో పాటు ఆలోచనను ప్రభుత్వం మానుకోవాలని అన్నారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల హుజురాబాద్ పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర అనారోగ్య పాలవుతారని అన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని చెడగొట్టే ప్రాజెక్టును ప్రభుత్వం పక్కన పెట్టాలని వారు డిమాండ్ చేశారు. కొత్తపల్లి సమీపంలో ఈ యూనిట్ నెలకొల్పడం వల్ల చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, రైతులు ఆరోగ్యపరంగా తీవ్ర సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ డంపింగ్ యార్డు నుంచి వెలువడే కాలుష్యం కారణంగా శ్వాసకోశ వ్యాధులు, చర్మ వ్యాధులు సహా అనేక రకాల అనారోగ్య సమస్యలు, దుష్ప్రభావాలు తప్పవని వారు అన్నారు. వాతావరణ కాలుష్యం పెరిగి పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని, సమీప గ్రామాల్లోని పశువులు, జంతువులకు కూడా ఇబ్బందులు తలెత్తుతాయని వారన్నారు. ప్రజారోగ్యం పర్యావరణ భద్రత దృష్ట్యా, కొత్తపల్లి సమీపంలో ప్రతిపాదిత డంపింగ్



యార్డు నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలని, ఈ ప్రాజెక్టును నివాస ప్రాంతాలకు దూరంగా మరొక ప్రదేశానికి తరలించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఎండి. ఖలీద్ హుస్సేన్, వేల్పుల రత్నం, సాదుల రవీందర్ బాబు, మేకల తిరుపతి, వేల్పుల ప్రభాకర్, పసుల స్వామి, ప్రకాష్, వెంకట రమణ, రమేష్, గోపాల్ రావు, గోస్కుల ముత్యం రాజు, ఉప్పు శ్రీనివాస్, చందు, రవీందర్, దొంత సంపత్, సొల్లు దశరథం, ఎండి. లడ్డు, ఎండి. అజ్జు, రాజేశ్వర రావు, లక్ష్మణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని నాగేశ్వర్ రెడ్డి పిలుపు

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలోని 26 గ్రామాలలో బిజెపి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి ప్రజలను కోరారు. సోమవారం ?భారతీయ జనతా పార్టీ వీణవంక మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల మండలం కార్యశాలలో ఒక కీలక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధుల నుంచే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని స్పష్టం చేశారు. అందువల్ల గ్రామాల ప్రజలు అభివృద్ధిని కోరుకుంటే భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాల్సిన అవసరం ఉందని ఆయన కోరారు. ?మండలంలోని 26 గ్రామ పంచాయతీలకు పోటీ చేసేందుకు ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని, ప్రతి గ్రామం నుంచి కూడా భారీ సంఖ్యలో అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ?పార్టీ కోసం నిజాయితీగా కష్టపడ్డ కార్యకర్తలను గుర్తించి, వారికి మాత్రమే టికెట్ ఇవ్వడం జరుగుతుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ?ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు బత్తిని నరేష్ గౌడ్, జిల్లా కార్యదర్శి నరసింహా రాజు, మాజీ మండల అధ్యక్షుడు ఆదిరెడ్డి, అడిచర్ల రాజు, ముత్యాల రవీందర్, వివిధ గ్రామాల నుంచి పోటీ చేయనున్న అభ్యర్థులు, బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ కు ఓటు వేయాలి

**సూర్య, వీణవంక**



గ్రామాలు అభివృద్ధి పథంలో నిలవాలంటే కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఓటు వేసి గెలిపించాలని వీణవంక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని, స్థానిక ఎన్నికల్లో గ్రామాల్లో కాంగ్రెస్ మద్దతు దారులను గెలిపించాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ అభివృద్ధి మరింత ముందుకెళ్తాందన్నారు. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని సూచించారు. డబుల్ బెడ్ రూం ఇళ్లు, ఉచిత బస్సు ప్రయాణం, సన్న బియ్యం, బోనస్, రైతులకు రుణమాఫీ వంటి అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు చెప్పారు.

## ధర్మారం యాదవ సంఘం అధ్యక్షులు గా ఆసరి దేవరాజు

**సూర్య, కోనరావుపేట**




కోనరావుపేట మండలం ధర్మారం లో శ్రీ కృష్ణ యాదవ సంఘం అధ్యక్షులుగా ఆసరి దేవరాజు ను సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ప్రధాన కార్యదర్శి గా ఆసరి వెంకటేశం, క్యాషియర్ గా ముడికే లక్ష్మిరాజం, కార్యవర్గ సభ్యులు గా ఆసరి లక్ష్మయ్య యాదవ సంఘం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...నాపై నమ్మకం ఉంచి నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న యాదవ సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. యాదవ సంఘం అభివృద్ధి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమం లో యాదవ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం,డబ్బు తరలిస్తే కఠిన చర్యలు.

**- పెద్దమ్మ చెక్ పోస్ట్ ను ఆకస్మిక తనిఖీ చేసిన సిరిసిల్ల డిఎస్పి నాగేంద్ర చారి.**

**సూర్య, గంభీరావుపేట**



తెలంగాణలో ఎన్నికల కోడ్ నేపథ్యంలో అనుమతి లేకుండా మద్యం డబ్బు తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సిరిసిల్ల డిఎస్పి నాగేంద్ర చారి హెచ్చరించారు. గంభీరావుపేట మండలం పెద్దమ్మ స్టేజి వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను సోమవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వాహన తనిఖీలు చేసి నమోదు చేసిన రిజిస్టర్ ను పరిశీలించారు. ప్రత్యక్షంగా పోలీస్ సిబ్బంది వాహనాల తనిఖీ చేస్తున్న తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని వాహన తనిఖీతో పాటు అక్రమ నగదు మద్యం రవాణాను అరికట్టాలని సూచించారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు మద్యం ఇతర విలువైన వస్తువులు తీసుకుని వెళుతున్నట్లు సమాచారం ఉంటే పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడితే వారిపై ఎన్నికల నియమావళి ప్రకారం చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డీఎస్పీ నాగేంద్ర చారి హెచ్చరించారు.

## బిఎంఎస్ ఆర్జీ రీజియన్ కార్యదర్శిగా శ్రీనివాస్ గౌడ్ నియామకం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కొత్తగూడెంలో జరిగిన సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ మజ్దూర్ సంఘ్(బిఎంఎస్) జనరల్ బాడీ సమావేశంలో దాసరి శ్రీనివాస్ గౌడ్ ను రామగుండం 1,2,3, రీజియన్ కార్యదర్శిగా నియమించారు. ఈ నియామక పత్రాన్ని సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ మజ్దూర్ సంఘ్ జనరల్ సెక్రటరీ పొన్నమనేని వేణుగోపాలరావు వారు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి యతిపతి సారంగపాణి, ఆర్జీ-3 ఏరియా ఉపాధ్యక్షులు అరుకాల ప్రసాద్, పిట్ కార్యదర్శిలు పాక కృష్ణ, మినుగు సంతోష్, కందుల మహేష్, మద్రి సంతోష్, వెంకట సాయి, సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ మజ్దూర్ సంఘ్ ఏరియా ఉపాధ్యక్షులు సాయి కృష్ణ, బ్రాంచ్ కార్యదర్శి వంశీ, ట్రెజరర్ నాగరాజు, డివిజన్ నాయకులు అంజి గౌడ్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ లో చేరిక

**సూర్య, కోనరావుపేట**



కోనరావుపేట మండలం మల్కపేట గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకుడు బొల్లారం తిరుపతి బీఆర్ఎస్ పార్టీలో చేరగా మండల అధ్యక్షుడు మాల్యాల దేవయ్య పార్టీ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. బొల్లారం తిరుపతి బిజెపి తరఫున సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేయగా అదే పార్టీ నుంచి మరో ఇద్దరు అభ్యర్థులు నామినేషన్ వేయడంతో పార్టీలో తనకు సరైన మద్దతు లేదని బీఆర్ఎస్ పార్టీలో చేరి సర్పంచ్ గా పోటీ చేస్తున్నాడు. ప్రజా సేవే లక్ష్యంగా నిత్యం ప్రజల్లో మమేకమవుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ డైరెక్టర్ దేవయ్య గౌడ్, బీఆర్ఎస్ నాయకులు ఆరె మహేందర్, ఉత్తెం శ్రీనివాస్, కర్రోళ్ల శేఖర్, కట్ల బీరయ్య,నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి క్రీడా పోటీల నిర్వహణ

**సూర్య, ఇల్లందకుంట**



పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లందకుంటలో మండల స్థాయి క్రీడా పోటీలను నిర్వహించారు. ఇందులో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న బాల బాలికలకు కబడ్డీ, కోకో, వాలీబాల్, షాట్ పుట్, రన్, వివిధ ఆటలను ఆడించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా గెలుపొందిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల చేతుల మీదుగా గోల్డ్ మెడల్, సిల్వర్ మెడల్, బ్రాంచ్ మెడల్ ని బహూకరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు తస్నీన్ నజ్మీన్ మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో క్రీడలు శారీరక దారుఢ్యానికి మానసిక ఉల్లాసానికి అలాగే విద్యాభ్యాసానికి సహకరిస్తాయని అన్నారు. ఆటలతో పాటుగా చదువుపై కూడా శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సిహెచ్. వేణు, కే. సత్యం, ఎం. సమ్మిరెడ్డి, జి. అన్నపూర్ణ, ఏ. సురేష్, సిహెచ్. రామకృష్ణ, కే. శంకర్, ఎం. ఐలయ్య, యు. లక్ష్మీనాచారి, విశ్వతేజ పాల్గొన్నారు.

# ప్రగతి పల్లె.. మూడపల్లె

**- పురోగతిలో మిగతా గ్రామాలకు దిక్సూచి.. - అన్ని హంగులతో గ్రామానికి వన్నె**

**- ప్రజల అవసరాలకు అనుగుణంగా సౌకర్యాలు - రైతు వేదికతో ప్రత్యేక గుర్తింపు సొంతం**

**- మెరుగైన అభివృద్ధితో ప్రత్యేక ఆకర్షణ**

**సూర్య, వేములవాడ**

చందుర్తి మండలం మూడపల్లి గ్రామం మెరుగైన ప్రగతితో రాష్ట్రంలో మిగతా గ్రామాలకు దిక్సూచిగా మారింది. మెరుగైన పురోగతి గ్రామానికి వన్నె తెచ్చింది. ప్రజల అవసరాలకు అనుగుణంగా సౌకర్యాలతో కట్టిపడేసేలా అందరి దృష్టిని గ్రామం వైపు మళ్ళిస్తుంది. రైతు వేదికతో రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు గ్రామ సొంతం.





**- అన్ని హంగులతో గ్రామానికి వన్నె**




గ్రామంలో నిర్మించిన రైతు వేదిక రాష్ట్ర స్థాయి గుర్తింపు దక్కించుకుంది. పల్లె ప్రకృతి వనం, కృషా వాటిక, పల్లె దవాఖాన, పంచాయతీ భవనం లాంటి సౌకర్యాలతో గ్రామానికి వన్నె తెచ్చాయి.

**- పంచాయితీ నిధులతో అదనపు అభివృద్ధికి శ్రీకారం**

గ్రామం మరింత అభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులతో పాటు అదనంగా పంచాయతీ నిధుల నుండి పనులకు శ్రీకారం చుట్టడంతో రూపురేఖలు మారి ఆదర్శ ప్రాయమైంది. రైతు వేదిక, ప్రకృతి వనం, కృష్ణా వాటికకు అదనపు ఖర్చు వెచ్చించారు. గ్రామ పంచాయితీ నుండి రైతు వేదికకు అదనంగా రూ. 8 లక్షలు ఖర్చు చేశారు. కాగా, ఈ రైతు భవనంను ప్రభుత్వం పోస్టర్‌పై ముద్రించడం విశేషం.



## మరింత అభివృద్ధికి బాటలు..

**- మాజీ సర్పంచ్ అంజిబాబు**



గ్రామస్తుల సహకారంతో గ్రామ అభివృద్ధికి బాటలు వేశా. పంచాయతీ నిధుల నుండి అదనంగా ఖర్చు పెట్టి గ్రామ రూపురేఖలు మర్చా. రూ. 2 కోట్లతో శ్రీ వెంకటేశ్వర ఆలయాన్ని నిర్మించా. ఈ ఎన్నికలో తన సతీమణి చిలుక మల్లేశ్వరీ పోటీలో ఉంది. సేవను ధర్మంగా భావించి, అభివృద్ధిని లక్ష్యం పెట్టుకొని మరోమారు ముందుకు వస్తున్నాం. గ్రామ ప్రజలు ఆశీర్వదిస్తారని పూర్తి నమ్మకం ఉంది.

## రాజకీయాల్లో తురక కాశలు ముందుండాలి

**- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ షరీఫ్**

**సూర్య, ఎల్లారెడ్డిపేట**



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న స్థానిక ఎన్నికల్లో తురక కాశ సోదరులు నామినేషన్లు వేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ షరీఫ్ పిలుపునిచ్చారు. తురక కాశలు సర్పంచు, వార్డు మెంబర్లు, ఎంపీటీసీలు, జడ్పిటిసిలుగా గెలిస్తే మన బస్తీలను అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుందని అన్నారు. మన జాతి బిడ్డలు స్థానిక ఎన్నికలల్లో పోటీల్లో నిలిస్తే వారికి సాటి తురక కాశలు అందరూ పూర్తి మద్దతునిస్తూ, తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిదని తెలిపారు. అన్ని రంగాల్లో తురక కాశలు ముందంజలో ఉండాలనేది రాష్ట్ర అధ్యకుడు బడే సాబ్ గారి ఆకాంక్ష అని పేర్కొన్నారు.

## భూపాలపల్లి ఏరియాలో 68 శాతం బొగ్గు ఉత్పత్తి

**- ఏరియా జిఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి**

**సూర్య, సెంటినరీ కాలనీ**



భూపాలపల్లి ఏరియా సంబంధించిన ఉత్పత్తి, ఉత్పాదకత, ఓవర్ బర్డన్ వెలికితీత రవాణా వివరాలను ఏరియా జనరల్ మేనేజర్ రాజేశ్వర్ రెడ్డి ఒక పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరం అక్టోబర్ మాసానికి సంబంధించి నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలలో 4.45 లక్షల టన్నులకు గాను 3.02 టన్నులు సాధించి 68 శాతం, ఓబీ వెలికితీతలో 51.50 లక్షల క్యుబిక్ మీటర్లగాను 37. 69 లక్షల క్యూబిక్ మీటర్లతో 73 శాతం ఓవర్ బర్డన్ వెలికి తీయడం జరిగిందని తెలిపారు. అలాగే ఈ నెలలో 4.45 లక్షల టన్నుల నుండి 2.85 లక్షల టన్నుల బొగ్గును రవాణా చేయడం జరిగిందని తెలిపారు. అలాగే ఈ నెలలో కొత్త జిమ్ ఏర్పాటు చేసుకుంటున్నామని తెలియజేశారు. రాబోయే రోజుల్లో ఏరియాకు కేటాయించిన ఉత్పత్తి లక్ష్యాలు సాధించుటకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు వారు తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో వార్షిక లక్ష్యాలు సాధించాలనే లక్ష్యంతో ముందుకు వెళ్ళుతున్నట్లు ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి తెలిపారు.

## ఆర్జీ-2 బొగ్గు ఉత్పత్తి లక్ష్యాల వివరాలు వెల్లడించిన జిఎం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-2 డివిజన్ బొగ్గు ఉత్పత్తి లక్ష్యాల వివరాలను జిఎం బండి వెంకటయ్య ఒక ప్రకటనలో వెల్లడించారు. డేటా ప్రకారం, కోల్ ఉత్పత్తి, ఓబీ తవ్వకం మరియు డిస్పాచ్ రంగాల్లో విశేషమైన ప్రగతి నమోదు అయిందని తెలిపారు. బొగ్గు ఉత్పత్తి 10,29,000 టన్ను లకు 9,69,656 టన్నులు సాధించి 94 శాతం సాధించడం జరిగిందని తెలిపారు. ఓబీ నెలవారీ లక్ష్యం 52,50,000 క్యూబిక్ మీటర్లకు 60, 37,039 క్యూబిక్ మీటర్లు సాధించి 115 శాతం సాధించడం జరిగిందని తెలిపారు. సింగరేణి సంస్థకు కీర్తి తెచ్చిన ఆర్జీ-2 ఏరియా సిబ్బందికి జిఎం బండి వెంకటయ్య అభినందనలు తెలిపారు.

## ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా పని చేయాలి

**- ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా పనిచేయా లని ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావు అన్నారు. నవంబర్ నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. వారు మాట్లా డుతూ నవంబర్ నెలలో రామగుండం-3 ఏరియాకు నిర్దేశించిన 5.70 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 4.09 లక్షల టన్నులు అనగా 72 శాతం బొగ్గు ఉత్పత్తి తో పాటు, కంపెనీ డిపార్ట్మెంట్ షావల్స్ కు నిర్దేశించిన 12.50 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి(మట్టి)వెలికితీత లక్ష్యానికి గాను 13.11 లక్షల క్యూబిక్ మీటర్లు అనగా 105 శాతం ఓ.బి (మట్టి) వెలికి తీయడం జరిగిందని, అలాగే ఆఫ్ లోడింగ్ కు నిర్దేశించిన 48 లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యానికి గాను 12.47 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి వెలికి తీసి 26 శాతం సాధించిందని, అదేవిధంగా 5.18లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. తదుపరి గనుల వారిగా ఉత్పత్తి వివరాలను తెలియజేస్తూ నవంబర్ నెలలో ఓ.సి.పి-1 గనికి నిర్దేశించిన 3.20 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 1.20 లక్షల టన్నులు అనగా 38 శాతం, ఓ.సి.పి-2 గనికి నిర్దేశించిన 2.50 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 2.89 లక్షల టన్నులు అనగా 116 శాతం బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించడానికి కృషి చేయాలన్నారు.

## స్వచ్ఛ హరిత విద్యాలయాలకు ప్రశంసా పత్రాలు

**- అభినందించిన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



జిల్లాలోని స్వచ్ఛ హరిత విద్యాలయాలకు ఎంపికైన హెచ్ఎంలు, బాధ్యులకు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రశంసా పత్రాలు సోమవారం అందజేశారు.

స్వచ్ఛ హరిత విద్యాలయాల కోసం సర్వే నిర్వహించగా, జిల్లాలోని 650 స్కూల్స్ సర్వేలో పాల్గొన్నాయి. ఇందులో నుంచి అత్యధిక స్కోర్ పొందిన 8 పాఠశాలలు ఎంపిక అయ్యాయి. కేటగిరి 1 (1 నుంచి 8వ తరగతి వరకు)లి ఎంపీపీఎస్ నేరేళ్ల, యూ పీ ఎస్ శ్రీ వాణి పోతుగల్, ఎంపీపీఎస్ మర్రిగడ్డ, ఎంపీపీఎస్ సిరిసిల్ల నెహ్రూ నగర్, కేటగిరి - 2 కింద (9 నుంచి 12వ తరగతి వరకు) జడ్పీ హై స్కూల్ జిల్లెల్ల, జడ్పీ హై స్కూల్ వెల్జిపూర్, కేజీబీవీ ముస్తాబాద్, వివేకానంద హైస్కూల్ వేములవాడ ఎంపికకాగా, ఆయా విద్యా సంస్థల హెచ్ఎంలు, బాధ్యులను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం కార్యక్రమాన్ని నిర్వహించి, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రశంసా పత్రాలు అందజేసి, వారిని అభినందించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా విద్యాధికారి వినోద్ కుమార్, అధికారి సతీష్ పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్‌లో భారీగా చేరికలు

**సూర్య - పెద్దపల్లి రూరల్**

పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణా రావు చేస్తున్న ప్రజా సేవకు ఆకర్షితులై పెద్దపల్లి మండలం కాసులపల్లి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. వారిలో వేల్పుల మనోహర్, ఆలువాల దామోదర్ రెడ్డి (సింగిల్ విండో మాజీ వైస్ చైర్మెన్), దాసరి చెంద్రశేకర్ రెడ్డి,వంగపల్లి సత్యనారాయణ రెడ్డి,ఆలువాల రాజిరెడ్డి,వేల్పుల సతీష్, బిరుదు మల్లేశం,కంది ఓదెలు, రాపోలు శంకర్, పిండ్యాల జనార్ధన్ రెడ్డి,ఇరుమల్ల హన్మంత్, కూర భూంరెడ్డి,వేల్పుల అంజయ్య,పబ్బతి నారాయణ రెడ్డి, మరాటి లింగయ్య,అవునూరి జితేందర్, అవునూరి సుమన్, మరాటి కనుకయ్య ,అవునూరి అజయ్,గొట్టే మల్లేశం, బొల్లం అంజయ్య , శ్రిరాల రాములు, మరాటి మహేందర్ ,అదెలా రవి, అవునూరి రాజేశం,అవునూరి అనిల్,బొంకురి కొమురయ్య, అవునూరి తిరుపతి ,అవునూరి అరవిందు,గద్దల సతీష్ గార్లతో పాటు 100 మందికి పైగా నాయకులు,కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పెద్దపల్లి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఎమ్మెల్యే ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ వైస్ చైర్మన్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో ఎయిడ్స్ అవగాహన ర్యాలీ

**సూర్య జమ్మికుంట**



వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది విస్డం కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ సంయుక్తంగా కలిసి జమ్మికుంట పట్టణంలో వరల్డ్ ఎయిడ్స్ డే ర్యాలీ జరిపారు జమ్మికుంట పట్టణంలోని పురవీధుల గుండా తిరుగుతూ హెచ్ఐవి నివారణ మనందరి బాధ్యత,ఓ యువత మేలుకో హెచ్ఐవి గురించి తెలుసుకో, కండోమ్ వాడండి హెచ్ఐవి నివారించండి,ఆరోగ్యమే ముద్దు హెచ్ఐవి వద్దు,సురక్షిత శృంగారం జీవితం బంగారం,హెచ్ఐవి గురించి చర్చిద్దాం హెచ్ఐవి నివారిద్దాం, వంటి నినాదాలతో ప్రజలకు అవగాహన కల్పిస్తూ గాంధీ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు ఇందులో పాల్గొన్న డాక్టర్ చందన,హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి విస్డం కళాశాల ప్రిన్సిపాల్ విజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధిపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని, ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు అందరూ కృషి చేయాలనీ అన్నారు. హెచ్ఐవి వైరస్ మానవ శరీరంలో రోగనిరోధక శక్తిని తగ్గిస్తుంది అన్నారు. అసురక్షిత శృంగారం వలన, కలుషితమైన రక్తం ఎక్కించడం వల్ల, కలుషిత సిరంజిలు, సూదులు వాడటం వల్ల ఈ వైరస్ ఒకరి నుండి ఇంకొకరికి వ్యాపిస్తుంది అన్నారు.ఎయిడ్స్ వ్యాధి గ్రాస్తులపై వివక్ష చూపరాధన్నారు.ఈ కార్యక్రమములో డాక్టర్ మొలుగు చందన, డాక్టర్ సంధ్యారాణి, విస్డం కళాశాల ప్రిన్సిపాల్ విజేందర్ రెడ్డి,హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, హెల్త్ సూపర్ వైజర్స్ అరుణ, సదానందం,హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎన్ఎంలు, కళాశాల విద్యార్థులు ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స కన్నా ముందు జాగ్రత్త ముఖ్యం

## - ఎయిడ్స్ వ్యాధిపై ప్రభుత్వం అవగాహన కార్యక్రమాలు
## - జగిత్యాల అభివృద్ధికి నిరంతరం కృషి - ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**



ఎయిడ్స్ వ్యాధి నివారణకు ప్రభుత్వం అనునిత్యం ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఉందనీ, వ్యాధి వచ్చిన తర్వాత చికిత్స కన్నా ముందస్తు జాగ్రత్తలు అత్యుత్తమ విధానమని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల పట్టణ 11వ వార్డులో 11 లక్షల నిధులతో అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే జగిత్యాల పట్టణ 11వ వార్డులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గాంధీనగర్‌ను సందర్శించి ఓపీ రిజిస్టర్ పరిశీలించి,మందులు,ల్యాబ్ రిపోర్టులు సదుపాయాలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా వ్యాధిగ్రస్తులకు, ప్రజలకు నిత్యం ఎయిడ్స్ వ్యాధి పై తీసుకుంటున్న అవగాహన చర్యలు గురించి అడిగి తెలుసుకున్నారు. గాంధీనగర్ ప్రైమరీ స్కూల్‌ను సందర్శించి మౌలిక సదుపాయాలు గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకొని, సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఎయిడ్స్ వ్యాధి నివారణకు ప్రభుత్వం అనునిత్యం ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఉందనీ ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు వైద్యులు చికిత్స అందించడం అభినందనీయం అన్నారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు వారి వ్యాధి గురించి వైద్యులకు తెలియజేయడం వల్ల ముందస్తు జాగ్రతాలు చేపడతారు.వారికి చికిత్స చేసిన వైద్య పరికరాలు ఇతరులకు వినియోగించకపోవడం వల్ల అనేకమందికి స్థానాలను రక్షించిన వారు అవుతారని అన్నారు. ఎయిడ్స్ మహమ్మారి వల్ల ఎన్నో కుటుంబాలు విచ్ఛిన్నం అయ్యాయనీ, ఎయిడ్స్ రోగులను సమాజం నుండి దూరం చేయకుండా ప్రజలు మద్దతుగా ఉండాలనీ ఎయిడ్స్ అంటు వ్యాధి కాదని అంటించుకొనే వ్యాధి అని అన్నారు ఎమ్మెల్యే. గాంధీనగర్ చింతకుంట వద్ద బాబు జగ్జీవన్ పార్కు అభివృద్ధి చేస్తామన్నారు. జగిత్యాలకు అత్యదిక పల్లె దవాఖానాలు బస్తీ దవాఖాన లు మంజూరు చేయటం జరిగిందనీ, జగిత్యాల పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా నన్నారు. రాష్ట్రంలోనే అత్యధిక నిధులు జగిత్యాలకు మంజూరు చేయటం జరిగింది అని,పట్టణంలో ప్రతి వార్డులో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఈ ఆనంద్,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,మాజీ కౌన్సిలర్‌లు బాలే శంకర్, డిష్ జగన్ పంబల రాము,పద్మావతి పవన్, నాయకులు దుమాల రాజ్ కుమార్,శరత్ రావు, పోతునుక మహేష్, ఉప్పరీ రెడ్డి,నక్క గంగాధర్ శ్రీనివాస్,రాజేష్,శ్యామ్, క్రాంతి, సంకే మహేష్, మున్సిపల్ సిబ్బంది,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## అవకాశం ఇవ్వండి

**- గ్రామ అభివృద్ధి కొరకు నిరంతరం పని చేస్తా**
**- ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా**
**- సుందరగిరి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన జంగ శిరీష రెడ్డి**

**సూర్య -చిగురుమామిడి**



చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన జంగా శిరీష వెంకట రమణారెడ్డి సోమవారం నామినేషన్ వేశారు. అవకాశం కొందరికి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా నిర్మిస్తానని టిఆర్ఎస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి జంగా శ్రీ విశ్వ వెంకటనారాయణ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా నిర్మిస్తానని టిఆంఎస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి జంగా శిరీష రమణారెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా జంగా శిరీష వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్దె లక్ష్యంగా నిరంతరం పనిచేస్తానని,ప్రజా సమస్యల పరిష్కారంకోసం కృషి చేస్తానని చెప్పారు.గ్రామ సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక నిధులు వెచ్చించి గ్రామ అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా పనిచేస్తానని పేర్కొన్నారు. మౌలిక సదుపాయాల కల్పనకు ముందుంటానని,ప్రతి ఒక్కరు ఓటు వేసి ఆశీర్వదించి అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కొమ్ము కొమురయ్య,మాజీ ఎంపీటీసీ సభ్యుడు కాశబోయిన నరసయ్య,మాజీమండల అధ్యక్షుడు రామోజు కృష్ణమాచారి, మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు పత్తెం వీరస్వామి,మాజీ ఉపసర్పంచ్ జంగా శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఆలయ చైర్మన్ గందే సంపత్, కక్కెర్ల ఆంజనేయులు,బద్దం మల్లారెడ్డి,తాళ్లపల్లి కిరణ్ కుమార్,మెడబోయిన శ్రీనివాస్,బొజ్జ మల్లేష్,కర్రేబత్తుల నారాయణ,గిరబోయిన పోచయ్య పాల్గొన్నారు.



## మండలంలో నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన రూరల్ ఏసీపీ

**- నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు**

**సూర్య-మానకొండూర్**




మానకొండూర్ మండలంలోని అన్నారం, పచ్చునూర్, ఊటూర్ రెండవ విడత సర్పంచ్,వార్డు సభ్యుల అభ్యర్థుల నామినేషన్ కేంద్రాన్ని కరీంనగర్ రూరల్ ఎసిపి విజయ్ కుమార్,స్థానిక తహశీల్దార్ విజయ్ కుమార్,సీఐ సంజీవ్ తో కలసి పరిశీలించారు. సోమవారం పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడి నామినేషన్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు కరీంనగర్ రూరల్ ఏసీపి విజయ్ కుమార్ తెలిపారు.నామినేషన్ లు దాఖలు చేసే క్లస్టర్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత ఏర్పాట్లు చేసామన్నారు.నామినేషన్ సెంటర్ వద్ద బిఎన్ఎస్ 163 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు.ఎన్నికల సందర్భంగా నామినేషన్ల దాఖల సందర్భంలో అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా పాటించాలని కేంద్రాలలో ఉన్న అభ్యర్థులకు ఏసీపీ సూచించారు.

## స్వచ్ హరిత విద్యా రేటింగ్ సాధించిన మర్రిగడ్డ పాఠశాల

**సూర్య చందుర్తి**



చందుర్థి మండలం మర్రిగడ్డ ప్రభుత్వ పాఠశాలలో పరిశుభ్రత విద్యార్థులకు కావాల్సిన మౌళిక వసతుల కల్పనలో జిల్లా స్థాయి ఉత్తమ ఫలితాలు సాధించినందుకు గాను ప్రధానోపాధ్యాయులు గడప రఘుపతిరావు, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.జాతీయ స్థాయిలో 2025-26 సంవత్సరమునకు స్వచ్ఛ హరిత విద్యాలయ" రేటింగ్ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి 650 పాఠశాలలు పాల్గొనడం జరిగింది.ఇందులో నుండి అత్యధిక స్కోర్ పొందినటువంటి ప్రాథమిక పాఠశాలలు 4,ఉన్నత పాఠశాలలు నాలుగింటిని జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలోని జిల్లా కమిటీ ఎంపిక చేసి రాష్ట్ర స్థాయికి పంపడం జరిగింది.కేటగిరి 1 (1 నుండి 8వ తరగతి వరకు) నుండి "5 స్టార్ రేటింగ్" పొంది "ప్రాథమిక పాఠశాల మర్రిగడ్డ"(చందుర్తి మండలం) రాష్ట్ర స్థాయికి ఎన్నికైనది.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు గడప రఘుపతిరావుకు జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రం అందించారు.జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో కూడా ఎన్నికై జాతీయ స్థాయికి వెళ్ళేలా చూడాలని అన్నారు.మండలం నుండి రాష్ట్రస్థాయిలో ఎన్నికనందుకు మండల విద్యాధికారి ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## రెండవ రోజు కొనసాగిన నామినేషన్లు

**సూర్య-మానకొండూర్**



మానకొండూర్ మండలంలోని 12 నామినేషన్ కేంద్రాల్లో రెండో రోజు నామినేషన్ స్వీకరణ కొనసాగింది.మానకొండూర్ గ్రామ సర్పంచ్ పదవి కోసం తాళ్లపల్లి వర్షిణి-శేఖర్ గౌడ్,పచ్చునూర్ సర్పంచ్ పదవికి పారునంది కిషన్,కనకం అశోక్,సిరిసిల్ల చంద్రయ్య, అన్నారం సర్పంచ్ అభ్యర్థిగా ఆరెల్లి మంజుల-సంపత్ గౌడ్, నామినేషన్లు వేశారు. పార్టీలతో సంబంధం లేకుండా అందర్నీ కలుపుకుంటూ గ్రామాన్ని అభివృద్ధిలో ముందుకు నడిపిస్తానని వారు తెలిపారు.

## 3 నుండి గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ

**- ఎంపిడివో సునీత**

**సూర్య, హుజురాబాద్**



స్థానిక సంస్థల ఎన్నికలను పురస్కరించుకొని మూడో విడత హుజురాబాద్ మండలంలో ఎన్నికలు ఉన్నందున ఈనెల 3వ తేది నుండి గ్రామపంచాయతీ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ ప్రారంభమవుతుందని హుజురాబాద్ ఎంపిడివో, జిల్లా సహాయ ఎన్నికల అధికారి తూర్పాటి సునీత అన్నారు. హుజురాబాద్ మండలంలో 20 గ్రామాలను ఆరు క్లస్టర్లుగా విభజించినట్లు, ఒక్కొక్క క్లస్టర్ కు రిటర్నింగ్ అధికారి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి లను నియమించినట్లు అన్నారు. వీరు 3వ తేది నుండి క్లస్టర్ కేంద్రాలలో నామినేషన్లను స్వీకరిస్తారని అన్నారు. సిర్సపల్లి క్లస్టర్ లో నాలుగు గ్రామాలు పోతిరెడ్డిపేట, వెంకట్రావుపల్లి, సిర్సపల్లి, రంగాపూర్ లు ఉన్నాయి. చెల్పూర్ క్లస్టర్ లో చెల్పూర్, శాలపల్లి - ఇందిరానగర్, రాజపల్లి, రాంపూర్ గ్రామాలు ఉన్నాయి. సింగాపూర్ క్లస్టర్‌లో సింగాపూర్, తుమ్మనపల్లి, మాందాడి పల్లి గ్రామాలు ఉన్నాయి. కందుగుల క్లస్టర్ లో కందుగుల, అంబేద్కర్ నగర్, ధర్మరాజు పల్లి గ్రామాలు ఉన్నాయి. పెద్ద పాపయ్యపల్లి క్లస్టర్‌లో పెద్ద పాపయ్యపల్లి, చిన్న పాపయ్యపల్లి, కాట్రపల్లి గ్రామాలు ఉన్నాయి. జూపాక క్లస్టర్ లో జూపాక, కనుకుల గిద్ద, బొత్తలపల్లి గ్రామాలు ఉన్నాయి. ఆయా గ్రామాల ప్రజలు తమ నామినేషన్లను క్లస్టర్ లోనే వేయాలని ఆమె కోరారు. క్లస్టర్ అధికారులకు ఎన్నికల సంఘం రూపొందించిన నియమాలు పాటించాలని, వాటి ప్రకారమే నామినేషన్లు స్వీకరణ కార్యక్రమం ఉంటుందని ఆమె అన్నారు.

## ధర్మారం తహసీల్దార్‌గా శ్రీనివాస్


**సూర్య ధర్మారం**



ధర్మారం తాహసిల్దారుగా దురిశెట్టి శ్రీనివాస్ సోమవారం నాడు బాధ్యతలు స్వీకరించారు. పెద్దపల్లి కలెక్టరేట్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న దురిశెట్టి శ్రీనివాస్ ఆదివారం రాత్రి జరిగిన బదిలీల్లో భాగంగా ధర్మారం తహసిల్దార్‌గా నియమితులై సోమవారం నాడు బాధ్యతలు స్వీకరించారు. గతంలో ధర్మారం తాహసిల్దారుగా 2023 జనవరిలో ధర్మారంకు బదిలీపై వచ్చి కొద్ది మాసాల పాటు తహసీల్దారుగా పనిచేశారు. ఎన్నికల బదిలీల్లో భాగంగా పెద్దపల్లి ఏవోగా బదిలీపై వెళ్లిన శ్రీనివాస్ రెండోసారి తాహసిల్దారుగా బాధ్యతలు స్వీకరించారు. తాహసిల్దార్ కు డిప్యూటీ తహసిల్దార్ ఉదయ్ కుమార్, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు వరలక్ష్మి, నవీన్ రావ్, సిబ్బంది స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

## రుద్రంగి గ్రామ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా గండి నారాయణ

**సూర్య రుద్రంగి**



మేజర్ గ్రామమైన రుద్రంగి గ్రామ సర్పంచ్‌గా ఎట్టకేలకు గండి నారాయణ సోమవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ప్రభుత్వ ఆది శ్రీనివాస్ ప్రకటించారు. అధికార పార్టీ కాంగ్రెస్ లో గత వారం రోజులుగా ముగ్గురు అభ్యర్థులు పోటీలో నిలువగా సర్పంచ్ అభ్యర్థిగా ఎవరిని ప్రకటిస్తారని అటు కాంగ్రెస్ శ్రేణులు ఇటు ప్రజల్లో తీవ్ర చర్చ జరిగింది. ఈ చర్చకు ప్రభుత్వ విప్ ఆధి శ్రీనివాస్ ముగింపు పలికి గండి నారాయణను అధికా రికంగా ప్రకటించడంతో కాంగ్రెస్ శ్రేణులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్య కర్తలు, నాయకులు ఏకతాటిపై ఉండి గండి నారాయణ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సూచించారు.

# అభివృద్ధి, పర్యావరణం రెండు చేతులు కలిపి ముందుకు సాగాలి

- నేడు ప్రపంచం మొత్తం పర్యావరణహితానికి పాటుపడుతుంది.
- మన దేశం ఆ దిశగా మరింత ముందుకు పోవాల్సిన అవసరం ఉంది
- పర్యావరణానికి జరిగిన నష్టం ప్రకృతి ప్రకోపంలో కనిపిస్తోంది
- వర్క్ షాప్ లో జాతీయ స్థాయి " కోల్ మైనింగ్, పర్యావరణ సుస్థిరత "
- కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ ఎక్స్ పర్ట్ అప్రైజల్ కమిటీ చైర్మన్ ఇందర్ పాల్ సింగ్ మాథారు
- అనేక పర్యావరణ చర్యలతో సింగరేణి ముందడుగు - సింగరేణి సీఎండీ నేనావత్ బలరాం నాయక్

**సూర్య, సెంటినరీ కాలనీ**



పర్యావరణం, అభివృద్ధి రెండూ కలిసి నడిచినప్పుడే సుస్థిర కోల్ మైనింగ్, ప్రగతి సాధ్యమవుతాయని, అభివృద్ధి కోసం పర్యావరణాన్ని నిర్లక్ష్యం చేయడం ఇక కుదరదని కేంద్ర పర్యావరణ అటవీ శాఖ ఎక్స్ పర్ట్ అప్రైజల్ కమిటీ చైర్మన్ ఇందర్ పాల్ సింగ్ మాథారు అన్నారు. హైదరాబాద్‌లో సోమవారం సింగరేణి కాలరీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన "కోల్ మైనింగ్, పర్యావరణ సుస్థిరత" అనే అంశంపై జరిగిన జాతీయ స్థాయి వర్క్ షాప్ లో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలు పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తున్నాయని ఈ విషయంలో మనం కొంత వెనుకబడి ఉన్నామన్నారు. మానవాళి పర్యావరణకు నష్టం కలిగిస్తున్న నేపథ్యంలో ప్రకృతి ప్రకోపిస్తోందని, అది వరదలు భూకంపాలు, ధ్రువ ప్రాంతంలో మంచు కరగడం, హిమాలయాలు కరిగిపోవడం వంటి చర్యలు మనకు కనిపిస్తోందన్నారు. కనుక పర్యావరణ కు ఎక్కువ ప్రాధాన్యతని ఇస్తూ మైనింగ్ నిర్వహించడం ఎలా? అనే అంశం పైన ఈ వర్క్ షాప్‌లో మేధావులు మంచి నిర్ణయాలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. గౌరవ అతిథిగా పాల్గొన్న ఎక్స్ పర్ట్ అప్రైజల్ కమిటీ మెంబర్ సెక్రటరీ సుందర్ రామనాథన్ మాట్లాడుతూ పర్యావరణహితంగా కొంత మైనింగ్‌లో మార్పులు వచ్చినప్పటికీ ఇవి మరింతగా పెరగాలని సూచించారు. సింగరేణి సంస్థ సీఎండీ నేనావత్ బలరాం నాయక్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ మొదటి నుంచి కేంద్ర పర్యావరణ అటవీ మంత్రిత్వ శాఖ దిశా నిర్దేశంలో అన్ని రకాల చర్యలు తీసుకుంటూ మైనింగ్ కార్యక్రమాలు చేపడుతోందన్నారు. ఇవి కాక తాము పర్యావరణ హితంగా ఓవర్ బర్డెన్ నుండి ఇసుక తయారీ ప్లాంట్లను ఏర్పాటు చేశామని, వాతావరణ కాలుష్యం జరగకుండా మిస్ట్ స్ప్రేయింగ్, డ్రై ఫాగ్ డస్ట్ సప్రెషన్ పద్ధతులు అవలంబిస్తున్నామని వివరించారు. సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేశామని పంప్డ స్టోరేజ్ ప్లాంట్లను, గ్రీన్ హైడ్రోజన్, జియో థర్మల్ ఎనర్జీ వంటి ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. థర్మల్ పవర్ ప్రాజెక్టులో వెలువడే ఫ్లూ గ్యాస్ నుంచి కార్బన్ డయాక్సైడ్ ను వేరుపరిచి మిథనాలును తయారు చేసే ప్లాంట్ ను ప్రయోగాత్మకంగా చేపట్టామని, ఇవి కాక భూగర్భ జలాల పెంపుదలకు నీటి బిందువు జలసింధువు అనే కార్యక్రమం ద్వారా 62 కొత్త చెరువుల నిర్మాణం చేపట్టామని, 45 చెరువుల్లో పూడిక తీశామని వివరించారు. పర్యావరణ, జీవావరణ సమతుల్యత దెబ్బ తినకుండా మైనింగ్ రంగంలో ముందుకు పోవడానికి సింగరేణి సంస్థ సదా సంసిద్ధంగా ఉంటుందని ఆయన తెలియజేశారు. ఈ సదస్సులో దేశవ్యాప్తంగా పలు బొగ్గు కంపెనీలకు సంబంధించిన ప్రతినిధులు, పర్యావరణ శాస్త్రవేత్తలు లలిత్ కపూర్, డాక్టర్ ఉమేష్, జగన్నాథ రావు కహలేకర్, డాక్టర్ సంతోష్ కుమార్ హంపన్నవార్, ఎస్.చంద్ర శేఖర్, కె.బి.బిశ్వాస్, ప్రొఫెసర్ శ్యామ్ శంకర్ సింగ్, డాక్టర్ వినోద్ అగర్వాల్, మహిపాల్ సింగ్, డాక్టర్ రాజేష్ ప్రసాద్ రస్తోగి, తరుణ్ కత్తుల, ఎన్.జ్యోతి కుమార్, కె.లక్ష్మా పాల్గొన్నారు. ఈ వర్క్షాప్ ఉద్దేశాలను డైరెక్టర్ (పి అండ్ పి)కె.వెంకటేశ్వర్లు ముందుగా వివరిం చారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, ఈడీ(కోల్ మూవ్మెంట్) బి.వెంకన్న, జిఎం(కో–ఆర్డినేషన్)టి.శ్రీనివాస్, జీఎం(సీపీపీ)మనోహర్, జీఎం(ఎన్విరాన్మెంట్, ఫారెస్ట్రీ) సైదులు, కార్పొరేట్ జీఎంలు, ఏరియా జీఎంలు తదితరులు పాల్గొన్నారు. మొత్తం 7 టెక్నికల్ సెషన్లను నిర్వహించారు. వీటిలో ప్రధానంగా అటవీ భూముల బదలాయింపు, గనులతో చేపట్టవలసిన రీక్లెమేషన్, బయోడైవ ర్సిటీ పనులు, భూగర్భ జలాల సమతుల్యత పాటింపులో తీసుకోవలసిన జాగ్రత్తలు చట్టాలు మైనింగ్ సంస్థల కర్తవ్యాలు అనే అంశాల పైన సుదీర్ఘంగా చర్చించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన ఎన్నారై మిత్రులు

**సూర్య రుద్రంగి**



రుద్రంగి మండల కేంద్రానికి చెందిన మరిపెల్లి సతీష్ అనే వ్యక్తి నెల రోజుల క్రితం గుండెపోటుతో మస్కట్ దేశంలో మృతి చెందగా రుద్రంగి మస్కట్ ఎన్నారై మిత్రులు సోమవారం మృతుడి కుటుంబానికి 35 వేల రూపాయల ఆర్థిక సాయం అందించి అండగా నిలిచారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతుడు సతీష్ కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారని, వారిది నిరుపేద కుటుంబం కావడంతో తమ వంతు సాయంగా 30వేల రూపాయలు సతీష్ కుమారుడి పేరున ఫిక్సడ్ డిపాజిట్, 5 వేల నిత్యవసర సరుకులు అందించడం జరిగిందన్నారు. సతీష్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మస్కట్ ఎన్నారై సభ్యులు దేశవేణి నరేష్, చిట్టపూరం శంకర్, కోల చందు, కోల గంగాధర్లతో పాటు పాల్గొన్నారు.

## ఫ్లైయింగ్ స్కాడ్ బృందం విస్తృత తనిఖీలు

**సూర్య బీర్పూర్**



గ్రామ పంచాయతీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో జిల్లా సరిహద్దు మండలమైన బీర్పూర్‌లో ఫ్లైయింగ్ స్కాడ్ బృందం విస్తృత తనిఖీలు చేపట్టారు. మండలంలోని రేకులపల్లి చౌరస్తా వద్ద వాహనాలను ఆపి తనిఖీ చేస్తున్నారు. ఈ సందర్భంగా తనిఖీ బృందం సభ్యుడు, ఆర్ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బి సత్య ప్రసాద్ ఆదేశాల మేరకు తహసీల్దార్ సుజాత సూచనల ప్రకారం ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నామన్నారు. రూ 50,000ల కంటే ఎక్కువ డబ్బులు వెంట తీసుకువెళ్ళరాదన్నారు. మద్యం కూడా వాహనాల్లో తరలిస్తే ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘించి నట్టు అవుతుంది కావున ప్రజలు ప్రయాణాలు చేసే సమయంలో డబ్బు, మద్యం వెంట తీసుకువెళ్ళారాదని, ఎన్నికల కోడ్ ముగిసే వరకు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు.

## పి హెచ్ సి ఆధ్వర్యంలో ఎయిడ్స్ అవగాహన ర్యాలీ

**సూర్య-కథలాపూర్**



మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సిందూజ ఆధ్వర్యంలో సోమవారం ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం అనేది హెచ్ ఐ వి, ఎయిడ్స్ కు వ్యతిరేక పోరాటంలో ప్రజలను ఏకం చేయడానికి ప్రపంచ ఉద్దమని అన్నారు. రెడ్ రిబ్బన్ హెచ్ ఐ వి తో నివసించే ప్రజలకు అవగాహన,సార్వత్రిక చిహ్నం అని పేర్కొన్నారు.అన్ని గ్రామాల్లో ఆరోగ్య సిబ్బందితో ప్రజలకు అవగాహన ర్యాలీ నిర్వహిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిహెచ్‌వోలు వేణుగోపాల్,సుగుణ, హెల్త్ సూపర్ వైజర్ టి శ్రీదర్, ఫార్మసిస్టులు శ్రీ లత, విజేత,విజయ్ గౌడ్, ఎంఎల్‌హెచ్‌పిలు మమత, అభిషేక్ జాన్, ఎ ఎన్ ఎం లు రజిత, శిరీష,మంజుల,గంగా,ఆశా కార్యకర్తలు తదితరులు అన్నారు.

## రుద్రంగి పటేల్స్ యూత్ నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య రుద్రంగి**




రుద్రంగి మండల కేంద్రంలో పటేల్స్ యూత్ నూతన కార్యవర్గంను సోమవారం సంఘ సభ్యులు ఏకాగ్రీవంగా ఎన్నుకున్నారు. పటేల్స్ యూత్ అధ్యక్షుడిగా కోల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా పల్లికొండ చింటూ, ప్రధాన కార్యదరిర్శులుగా కోల నరేష్, ఎర్రం అరవింద్, కోశాధికారిగా పల్లికొండ వినయ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు కోల శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలో పటేల్స్ యూత్ సంఘం అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పటేల్స్ యూత్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## అల్లూరులో సెంట్రల్ హైమాస్ లైట్ ప్రారంభం

- ఆనందంతో అల్లూరు ప్రజల కనుల్లో వెలుగులు నింపిన రాజన్న.

**సూర్య యైటింక్లయిన్ కాలనీ**



రామగుండం అభివృద్ధిలో భాగంగా ప్రతి డివిజన్‌లో సెంట్రల్ హైమాస్ లైట్ల ఏర్పాటు కార్యక్రమం జరుగుతోంది. ఈ క్రమంలో 8వ కాలనీ 18వ డివిజన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన సెంట్రల్ హైమాస్ లైట్‌ను సోమవారం అదివారం రాత్రి రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మారెల్లి రాజీరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, డివిజన్ అధ్యక్షులు మార్కరాజు, దేవనపల్లి చక్రపాణి, పూజారి రాకేష్, సాదుల శీను, బాధ రాయలింగు, హుస్సేన్, ఓరుగంటి మహేష్, మారిపాక ఓదెలు, భూతం మదినయ్య, బొల్లం రాజు, తాటిపల్లి దేవయ్య, అనిల్, గంట సారయ్య, పట్టణ సోషల్ మీడియా ఇన్‌చార్జ్ మేకల అజయ్ తదితరులు పాల్గొన్నారు.డివిజన్ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్, మహిళా నాయకురాలు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పెద్దపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాష్ట్ర స్థాయి లైఫ్ సైన్సెస్ మాక్ టెస్ట్

**సూర్య - పెద్దపల్లి రూరల్**

పెద్దపల్లి లోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో రాష్ట్ర స్థాయి లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించబోయే స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్ లైఫ్ సైన్సెస్ పరీక్షకు సంబంధించి "మాక్ ప్రాక్టీస్ టెస్ట్ " ను ఆన్లైన్ లో నిర్వహించినట్టు కళాశాల ప్రిన్సిపల్ డా. కె.లక్ష్మీ నర్సయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ పరీక్ష ను కళాశాలలోని జంతు శాస్త్ర విభాగ ఇంచార్జి డా.సీ.హెచ్.తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఇప్పటి వరకు ఈ మాక్ పరీక్ష కు రాష్ట్రం లోని అన్ని జిల్లాల నుండి పెద్ద సంఖ్య లో అభ్యర్థులు రిజిస్ట్రేషన్ చేసుకుని పరీక్షకు హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించబోయే ఈ పరీక్ష లో ఉత్తీర్ణులు అయిన వారు డిగ్రీ లెక్చరర్ ఉద్యోగానికి మరియు యూనివర్సిటీ లలో అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగానికి అర్హత సాధిస్తారు. ప్రాక్టీస్ టెస్ట్ ను నిర్వహించిన జంతు శాస్త్ర విభాగ ఇంచార్జి డా. సీ హెచ్.తిరుపతిని కళాశాల ప్రిన్సిపల్ మరియు అధ్యాపక బృందం అభినందించారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**సూర్య తిమ్మాపూర్**



తిమ్మాపూర్‌లోని శ్రీ చైతన్య ఇంజినీరింగ్ కళాశాల సమీపంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పొన్నం శ్రీకాంత్ గౌడ్ (34) మృతి చెందాడు. రోడ్డు దాటుతున్న సమయంలో గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో తీవ్రగాయాలు కావడంతో ఆయన అక్కడికక్కడే మరణించినట్లు పోలీసులు తెలిపారు. మృతుడు కరీంనగర్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ గౌడ్ సోదరుడని గుర్తించారు. సమాచారం అందుకున్న ఎల్ఎండి శ్రీకాంత్ గౌడ్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## శిశు మందిరాలు సంస్కారాన్ని నింపే కేంద్రాలు

- మాతృశక్తి ప్రాంత సహసంయోజక్ శ్రీవాణి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



శిశుమందిరాలు విద్యార్థుల్లో సంస్కారాన్ని నింపే కేంద్రాలని విశ్వహిందూ పరిషత్ మత్రుశక్తి ప్రాంత సహ సంయోజక్ శ్రీవాణి ఉద్ఘాటించారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) వందేళ్ళ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా శ్రీసరస్వతి శిశుమందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యాభారతి అఖిల భారతీయ శిక్షాసంస్థ ఆధ్వర్యంలో సప్తశక్తి సంఘం కార్యక్రమం జరిగింది. కుటుంబ వ్యవస్థను కాపాడే బాధ్యతను ఆదర్శవంతమైన ఇంటి మహిళగా స్వీకరించాలన్నారు. పిల్లలు సక్రమమార్గంలో పెరగాలన్నా, వారిని ఆదిపరాశక్తులుగా తీర్చిదిద్దాలన్న ఇంట్లో మహిళలదే కీలకపాత్ర అన్నారు. అనంతరం మాతృశక్తి జిల్లా కార్యవాహ తారాబాయి మాట్లాడుతూ, దేశంలో ఉన్నతిలో మహిళల పాత్రపై అభిప్రా యాలను మహిళలతో పంచుకున్నారు. అనంతరం కుటుంబ ప్రభోదనులో భాగంగా ఉమ్మడి కుటుంబాలన్ని నడిపిస్తున్న సత్తెమ్మను, స్వయంఉపాధితో రాణిస్తున్న లహరి బోటిక్స్ సంధ్య, తోడుపునూరి కమలకు సన్మానం చేశారు. ఈ సమ్మేళనానికి గండు స్రవంతి అధ్యక్షత వహించగా, పాఠశాల ప్రధానాచారిణి మోర మంజుల, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సి ఈ ఐ ఆర్ తో పోయిన మొబైల్ ఫోన్ తిరిగి పొందండి

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ - జిల్లా పరిధిలో 28 లక్షల విలువగల 136 మొబైల్ ఫోన్లను అందజేత**

**సూర్య జగిత్యాల**

సెల్ ఫోన్ పోయిన, చోరీకి గురైన ఆందోళన చెందవద్దని సి ఈ ఐ ఆర్ యాప్ ద్వారా తిరిగి పొందవచ్చని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోగొట్టుకున్న, చోరి గురై స్వాధీనం చేసుకున్న 27 లక్షల విలువగల 136 సెల్ ఫోన్ లను బాధితులకు అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోయిన, చోరీకి గురైన మొబైల్ ఫోన్లను త్వరితగతిన పట్టుకోవడానికి సి ఈ ఐ ఆర్ వెబ్సైట్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ వెబ్సైట్లో వినియోగదారులు






వివరాలను నమోదు చేసుకుంటే మొబైల్స్ ని ఈ పోర్టల్ ద్వారా సులభంగా స్వాధీనం చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా సుమారు 3.5 కోట్ల విలువగల 1548 ఫోన్ లను రికవరీ చేసి బాధితులకు అందించడం జరిగిందని అన్నారు. సెల్ ఫోన్ల రికవరీ కోసం ప్రత్యేక టీం ఏర్పాటు చేయడం జరిగిందని ఆవశ్యకతను తెలుపుతూ ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. పోయిన సెల్ ఫోన్ పట్ల అశ్రద్ధ చేస్తే ఫోన్లలో ఉన్న వ్యక్తిగత గురించి నష్టాన్ని కాజేస్తుందన్నారు. ఇది వ్యక్తిగత సామాజిక భద్రతకు భంగం కలుగుతుందన్నారు. దొంగిలించిన ఫోన్లను నేరాలకు పాల్పడే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ వెబ్సైట్లో వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. అదే విదంగా ఎవరైనా సెకండ్ హాండ్ ఫోన్ లు కొనే ముందు అప్లికేషన్లో అట్టి ఫోన్ యొక్క వివరాలను ఐ ఎం ఈ ఐ నంబర్లు నమోదు చేసి చెక్ చేసుకోవాలని అన్నారు. అదేవిధంగా ఎవరికైనా సెల్ఫోన్లు దొరికితే సంబంధిత పోలీస్ స్టేషన్లో గాని, ఆ నెంబర్ వారికి ఫోన్ చేసి వారికి అప్పగించాల్సిందిగా సూచించారు. ఈ సందర్భంగా సాంకేతిక ఉపయోగించి మొబైల్ ఫోన్లో రికవరీ చేయడంలో ప్రతిభ కనబరిచిన ఐటి కోర్ ఇన్స్పెక్టర్ రఫీక్ ఖాన్, సీఈఐఆర్ టీం ఆర్ఎస్ఐ కృష్ణ, హెడ్ కానిస్టేబుల్ మహముద్ , కానిస్టేబుల్ లు అజర్ లను జిల్లా ఎస్పీ అభినందించారు. పోగొట్టుకున్న తమ ఫోన్లను తిరిగి అప్పగించిన పోలీసు శాఖ కు జిల్లా ఎస్పీకి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఐఎంఏ కరీంనగర్ ఆధ్వర్యంలో
# ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ

**సూర్య కరీంనగర్**




ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఇండియన్ మెడికల్ అసోసియే షన్ (ఐఎంఏ) కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. సుమారు 200 మందికి పైగా సీవీఎం కళాశాల విద్యార్థులు ఈ ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. మహాత్మా జ్యోతిబా పూలే పార్కు నుంచి ప్రారంభమైన ఈ ప్రదర్శన తెలంగాణ చౌరస్తా, ప్రతిమ మల్టిప్లెక్స్ సర్కిల్ మీదుగా కలెక్టరేట్ వద్ద ముగిసింది. ఈ సందర్భంగా ఐఎంఏ మాజీ అధ్యక్షుడు డాక్టర్ రమణాచారి మాట్లాడుతూ, ప్రపంచ ఆరోగ్య సంస్థ డబ్ల్యూహెచ్ఓ ఈ సంవత్సరం నిర్ణయించిన థీమ్ "ఓవర్క మింగ్ డిస్రప్షన్, ట్రాన్స్ఫార్మింగ్ ది ఎయిడ్స్ రెస్పాన్స్" అని గుర్తుచేశారు. వ్యక్తిత్వ వికాసం, నీతి–నిబంధనలకు కట్టుబడి ఉండడం వంటి జీవన విలువలు ఎయిడ్స్ వంటి వ్యాధులను నివారించడంలో కీలక మని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఐఎంఏ అధ్యక్షురాలు డాక్టర్ అకుల శైలజ మాట్లాడుతూ, ఎయిడ్స్ సోకిన కుటుంబాలు ఇప్పటికీ సమాజంలో వివక్షను, సామాజిక ముద్రను ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వారు పడుతున్న మానసిక–సామాజిక సమస్యలను సమాజం అర్థం చేసుకోవా ల్సిన అవసరం ఉందని తెలిపారు. ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ మహేష్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎయిడ్స్ గుర్తింపు, చికిత్స కోసం అందుబాటులో ఉన్న యాంటీ రెట్రోవైరల్ చికిత్స (ఏఆర్టీ ) సేవలను ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేసినందుకు డాక్టర్ వర్సి, డాక్టర్ నీలిమ ధన్యవాదాలు తెలిపా రు. ఈ కార్యక్రమంలో డర్మాటాలజీ విభాగాధిపతి డాక్టర్ అంజిబాబు, డాక్టర్ రమేష్ కొల్లూరి, డాక్టర్ శివకుమార్, డాక్టర్ సునిల్ రెడ్డి, డాక్టర్ జ్యోతి, డాక్టర్ గీతా రెడ్డి, డాక్టర్ రవికాంత్, డాక్టర్ సాయి కృష్ణ, డాక్టర్ ఆదేపు సైలజ, సీవీఎం చైర్మన్ డాక్టర్ చాట్ల శ్రీధర్, ప్రిన్సిపాల్, అధ్యాప కులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలం రొంపికు ంట గ్రామానికి చెందిన ఉన్నింటి అనసూర్య డయాలసిస్ తో బాధప డుతూ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులకు 25 కిలోల బియ్యంతో పాటు నిత్యావసర సరుకులను సుందరం ఫౌండేషన్ సభ్యులు అందచేశారు. ఈ కార్యక్రమంలో చిప్పకుర్తి అరవింద్, చెన్నోజు చంద్రశేఖర్, కుక్క ప్రసాద్, కాంపెల్లి శశి కుమార్, చిప్పకుర్తి అక్షిత్, కుక్క నర్సింగం, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ మీకు వర్తించదా? సీఎం గారు

**- మాజీ సర్పంచ్ అంజయ్య**

**సూర్య కోరుట్ల రూరల్**



ఎన్నికల కోడ్ను ఉల్లంఘిస్తున్న. రాష్ట్ర ముఖ్యమంత్రి. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా గ్రామపంచాయతీ సర్పంచ్ మరియు వార్డు సభ్యుల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని, ముందు జరగబోయే ఎంపీటీసీ జడ్పిటిసి. ఎన్నికలను కూడా తమ వైపు తిప్పుకునే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి. గౌరవ రేవంత్ రెడ్డి శంకుస్థాపన పేరు మీద ఈనెల మూడు తారీఖున వందల కోట్ల విలువైన పనులకు శంకుస్థాపన లు చేస్తార అని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తల పరిశీలన మరియు సభా స్థలమే. పరిశీలిస్తున్నట్టు పత్రికల్లో. మరియు టీవీల్లో. విరివిగా ప్రచారం చేసుకుంటున్నారు రాష్ట్రంలో ఎన్నికల నియమా వళి ఉన్నట్టా లేనట్టా అనేది. అనేది అర్థం కావడం లేదని తెలంగాణ రాష్ట్ర. ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి వనతడుపుల అంజయ్య. ప్రశ్నించారు. ముఖ్యమంత్రివర్యులు కానీ మంత్రులు కానివ్వండి వారికి ప్రభుత్వం తరపు న అనేక ప్రభుత్వపరంగా శంకుస్థాపన చేసుకునే అధికారం ఉంది కానీ ఎన్నికల నియమాలలో కాదు ఎన్నికలకు ముందు చేసుకునే ప్రక్రియను చేసుకునేది ఉండే. లేదా ఎన్నికల్లో ముగిసిన అనంతరం ఎన్ని కోట్లు ఎన్ని వందల వేల కోట్ల శంకుస్థాపనలను చేసుకోవచ్చు కానీ ఇప్పుడు దానికి విరుద్ధంగా అన్ని ఉమ్మడి జిల్లాల్లో ముఖ్యమంత్రి పర్యటనలు ఖరారు చేసుకుని స్థానిక సంస్థల ఎన్నికల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని సర్పంచ్ మరియు వార్డు సభ్యుల ఓట్లు దండుకునే కానీ మరొకటి కాదని. అంజయ్య అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ఎన్నికల సంఘం. పర్యటన మీద స్పష్టమైనటువంటి ఒక ప్రకటన చేయవలసిన అవసరం ఉందన్నారు.

## ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో " ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ " కార్యక్రమం

**సూర్య కొడిమ్యాల**




ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో " ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ " కార్యక్రమం. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి, కళాశాల ప్రిన్సిపల్ కే వేణు, మాట్లాడుతూ విద్యార్థులు ఎయిడ్స్ పట్ల అవగాహన పెంచుకోవాలని, ఎయిడ్స్ రోగస్థులతో, స్నేహపూర్వకంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బి. భాస్కర్ మాట్లాడుతూ రోజురోజుకు ఎయిడ్స్ రోగస్తులు పెరుగుతున్నారని, ఎయిడ్స్ పట్ల ప్రజలకు అవగాహన, కల్పించినట్లయితే, దీన్ని నియంత్రించవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులైన జయపాల్ రెడ్డి, ప్రమోద్, బాలకృష్ణారెడ్డి, జయశీల, అనిల్, తిరుపతి, నర్సయ్య, సుమన్,విద్యార్థులు పాల్గొన్నారు.

## నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో
# సాధించడానికి కృషి చేయాలి

**-ఏపిఏ జిఎం కొలిపాక నాగేశ్వరరావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించడానికి కృషి చేయాలని ఏపిఏ జిఎం కొలిపాక నాగేశ్వరరావు అన్నారు. నవంబర్ నెల బొగ్గు ఉత్పత్తి వివరాలను అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వర రావు సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. వారు మాట్లాడుతూ అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ కు నవంబర్ నెలలో నిర్దేశించిన 1.65 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 0.17 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. ఉద్యోగులందరూ బాధ్యతాయు తంగా పనిచేస్తూ సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించడానికి కృషి చేయాలని అన్నారు. అలాగే డిసెంబర్ రెండో వారంలో 3వ ప్యానల్ లాంగ్వాల్ సాల్వేజింగ్ పనులను పునః ప్రారంభిస్తామన్నారు.
ఐటెం నెంబర్.1(గోదావరిఖని)

## ఆన్ లైన్ ద్వారా స్వీకరించిన ఫిర్యాదులు పరిష్కారం

**సూర్య-గోదావరిఖని**



రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మున్సిపల్ సేవలకు సంబందించి ఆన్ లైన్ ద్వారా స్వీకరించిన ఫిర్యాదులకు పరిష్కార మార్గం చూపడం జరిగిందని నగర పాలక సంస్థ కమిషనర్, జిల్లా అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ తెలిపారు. సమస్యలను పరిష్కరించడంలో రామగుండం నగర పాలక సంస్థ యంత్రాంగం సమర్థవంతంగా పని చేస్తుందని పేర్కొన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం ప్రారంభం ఏప్రిల్ 1 వ తేదీ నుండి నవంబర్ 30 వరకు గడచిన 8 నెలల్లో అన్ని విభాగాలకు సంబం దించి 2563 ఫిర్యాదులు రాగా 2510 ఫిర్యాదులను పరిష్కరించడం జరిగిందని తెలిపారు.

## సీసీ కెమెరాల ఏర్పాటు తో నేరాల నియంత్రణ

**-ఎస్ ఐ నరేష్ రెడ్డి**

**సూర్య చొప్పదండి**



సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా నేరాలు నియంత్రణ,నిందితుల గుర్తింపు సులువుగా ఉంటు ందని చొప్పదండి ఎస్ ఐ నరేష్ రెడ్డి అన్నారు. చొప్పదండి మండలంలోని వివేకానంద విగ్రహం కూడలిలో అన్ని దిశలలో 5 నెంబర్ ప్లేట్ డిటెక్టింగ్ సీసీ కెమెరాల ఏర్పాటు కోసం స్క్రాప్ షాప్ యజమానులు బొడిగె సంపత్ బోడిగే గంగయ్య,శెట్టిపెల్లి శివ చొప్పదండి పోలీస్ స్టేషన్ ఎస్ఐ నరేష్ రెడ్డి ద్వారా 60వేల రూపాయలు సీసీ కెమెరాల ఆపరేటర్ కు సోమవారం అందజేశారు. కెమెరాలను వారం రోజుల్లోగా ఏర్పాటు చేస్తామని ఆపరేటర్ తెలపారు. అనంతరం ఎస్ఐ నరేష్ రెడ్డి మాట్లాడుతూ మిగతా చౌరస్తాలలో, గ్రామాల్లో కూడా సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## భాదితునికి ఫోన్ అప్పజెప్పిన ఎస్సై చంద్ర కుమార్

**సూర్య- సుల్తానాబాద్**



సుల్తానాబాద్ మున్సిపల్ పరిధి లోని సుగ్లాంపల్లి కి చెందిన చిట్టవేని లచ్చయ్య మొబైల్ ఫోన్ పోగొట్టుకొని సుల్తానాబాద్ పోలీసులను సంప్రదిం చగా, సీఈఐఆర్ పోర్టల్ లో వివరాలు నమోదు చేసిన పోలీసులు మొబైల్ ఫోన్ ను గుర్తించి సోమవారం సుల్తానాబాద్ ఎస్సై చంద్రకుమార్ భాదితునికి అప్పగించారు. ఈ సంద ర్భంగా ఎస్సై చంద్ర కుమార్ మాట్లాడుతూ ఎవరైనా తమ సెల్ ఫోన్ ను పోగొట్టుకున్నా, దొంగతనానికి గురైనా అట్టి ఫోన్ వివరాలు సీఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేసుకోగలరని, ఈ పోర్టల్ ద్వారా మొబైల్ తిరిగి పొందే అవకాశం ఉందని సూచించారు అలాగే మొబైల్ ఫోన్స్, అనుమానిత వస్తువులు, ఇతర విలువైన వస్తువులు దొరికినట్లైతే వెంటనే పోలీస్ స్టేషన్లో అప్పగించాలని తెలిపారు.